# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్

## 2012 - 2013

పిల్లలు జాతి సంపద. వారిలో దాగి ఉన్న వైయక్తిక ప్రతిభ, వ్యుత్పత్తులను వెలికితీసి నాణ్యమైన విద్య ద్వారా అభివృద్ధి పరిచి, వారిని, వారివారి అభిలషణీయమైన రంగాలలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనేదే పాఠశాల విద్యాశాఖ సంకల్పం. ఈ దిశలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (APSCERT) దేశంలోనే ఉత్తమోత్తమ విద్యావేత్తల సహకారంతో, రాష్ట్రంలో ఉన్న అందరు Stake Holders (విద్యలో భాగస్వాములైన ఎల్లరను) ఆలోచన విధానాలను దృష్టిలో ఉంచుకొని బాలల విద్యా హక్కుచట్టం-2009, NCF-2005 నకు అనుగుణంగా చక్కని విద్యా ప్రణాళిక (curriculum) రూపొందించినది. అది ఈ విద్యా సంవత్సరం 2012-13 నుండి అమలులోకి వస్తుంది. పాఠశాల విద్యకు ఇదే పునాది. దీనిలో భాగమే పాఠశాల విద్య (1 నుండి 10 తరగతుల) పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దృక్పథం. అది ఏదన

# APSCF-2011

### రాష్ట్ర దృక్పథం (Vision of the State)

*ఇతరులను సరిగా అర్థం చేసుకుంటూ బాధ్యతాయుతులైన పౌరులుగా పిల్లలందరూ రూపొందేందుకు ఉన్నత ప్రమాణాలుగల నాణ్యమైన విద్యను ప్రతి పిల్లవాడికి అందజేయడమే రాష్ట్రదృక్పథం. పిల్లలకు వాళ్ల పరిసరాల పట్ల అవగాహన ఉండి దాన్ని గురించి వాళ్లు విమర్శనాత్మకంగా ఆలోచించాలి. వాళ్లు శ్రద్ధగా వినాలి. నిర్భయంగా మాట్లాడాలి. చదివినదీ, విన్నదీ అర్థం చేసుకోవాలి. అంతేకాక దాన్ని ప్రశ్నించగలగాలి. స్నేహపూరితమైన సహజ అభ్యసన వాతావరణంలో పిల్లలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించేందుకు, సందేహ నివృత్తి చేసుకునేందుకు ఉపాధ్యాయులు దోహదపడాలి. పిల్లల నైపుణ్యాలను పెంపొందిస్తూ అర్థవంతమైన బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. ఉపాధ్యాయులు సమాజం నుండి నేర్చుకుంటూ, నేర్చుకున్న దాన్ని తరగతి గదిలో అన్వయించాలి. పాఠశాల తమదనే భావన తల్లిదండ్రులలోనూ, సమాజంలోనూ ఉండాలి. వాళ్లు పాఠశాల కార్యకలాపాల్లో పాల్గొనాలి. యాంత్రికత, భౌతికత, పోటీతత్వం ప్రబలమవుతున్న ఈ ప్రపంచంలో సహకారం, ప్రతిస్పందన, మానవీయ, నైతిక విలువలకు పాఠశాల స్థానం కల్పించాలి.*

మీ ముందున్నది అదే దృష్టి, అదే దృక్పథం. ఈ దృష్ట్యా విద్యా విషయక క్యాలెండర్ రూపొందించబడినది. దీని అమలులో కీలక పాత్ర పోషించేవారు మా ఉపాధ్యాయులే. వారి అంకిత భావాలు, సామర్థ్యాలు, బోధన అభ్యసన నైపుణ్యాలు, కార్యశీలతలే మా లక్ష్యాలను దరిచేరుస్తాయి అని ఆశిస్తూ, పిల్లలకు మంచి భవిష్యత్తు ఆకాంక్షిస్తూ...

సర్వ శిక్షా అభియాన్

అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

కమీషనర్ మరియు సంచాలకులు,
పాఠశాల విద్యాశాఖ
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

రాష్ట్ర పథక సంచాలకులు,
రాజీవ్ విద్యామిషన్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

# ఉన్నత పాఠశాలల కాలనిర్ణయ పట్టిక

## ఎ. రాష్ట్రంలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు (హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు, జిల్లా కేంద్రాలకు మినహాయింపు)

| | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | స్వల్ప విరామం | మూడవ పీరియడ్ | నాల్గవ పీరియడ్ | భోజన విరామం | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ | స్వల్ప విరామం | ఏడవ పీరియడ్ | ఎనిమిదవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 6 నుండి 10 తరగతులకు | 9-45 | 9-50 | 9-50 నుండి 10-00 | 10-00 నుండి 10-45 | 10-45 నుండి 11-25 | 11-25 నుండి 11-35 | 11-35 నుండి 12-15 | 12-15 నుండి 12-55 | 12-55 నుండి 1-45 | 1-45 నుండి 2-30 | 2-30 నుండి 3-10 | 3-10 నుండి 3-20 | 3-20 నుండి 4-00 | 4-00 నుండి 4-40 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 50 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ |

## బి. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు, హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు

| | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | స్వల్ప విరామం | మూడవ పీరియడ్ | నాల్గవ పీరియడ్ | భోజన విరామం | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ | స్వల్ప విరామం | ఏడవ పీరియడ్ | ఎనిమిదవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 6 నుండి 10 తరగతులకు | 8-45 | 8-50 | 8-50 నుండి 9-00 | 9-00 నుండి 9-45 | 9-45 నుండి 10-25 | 10-25 నుండి 10-35 | 10-35 నుండి 11-15 | 11-15 నుండి 11-55 | 11-55 నుండి 12-45 | 12-45 నుండి 1-30 | 1-30 నుండి 2-10 | 2-10 నుండి 2-20 | 2-20 నుండి 3-00 | 3-00 నుండి 3-40 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 50 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ |

**సూచనలు :** హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో గల పాఠశాలలకు, రంగారెడ్డి జిల్లాల్లోగల పాఠశాలలకు ప్రాంతాలను బట్టి కాలనిర్ణయ పట్టిక (వ్యవధి తగ్గకుండా) జిల్లా కలెక్టర్లతో చర్చించి మార్పులు చేర్పులు చేపట్టుకోవచ్చు.

# కాల నిర్ణయ పట్టిక - ఉన్నత పాఠశాలల విషయవారీ భారత్వం

### 6, 7 తరగతులు

| విషయం/కృత్యం | వారానికి కేటాయించిన పీరియడ్లు (ఒక్కో తరగతికి) |
|---|---|
| (ఎ) కరిక్యులర్ (విద్యా విషయక) సబ్జక్టులు | |
| తెలుగు | 6 |
| హిందీ | 3 |
| ఆంగ్లం | 6 |
| గణితం | 8 |
| విజ్ఞాన శాస్త్రం (సామాన్యశాస్త్రం) | 6 |
| సాంఘిక శాస్త్రం | 6 |
| (బి) కో -కరిక్యులర్ సబ్జక్టులు | |
| కళా విద్య (చిత్రలేఖనం, కవిత్వం, నాటకం), సంగీతం-నాట్యం | 2 |
| శారీరక, ఆరోగ్య విద్య | 3 |
| పని విద్య/కంప్యూటర్ విద్య | 3 |
| నీతి విద్య | 1 |
| పరిసరాల విజ్ఞాన ప్రాజెక్టులు | 2 |
| గ్రంథాలయ పఠనం, వ్యాస, వక్తృత్వ, క్విజ్ మొదలగు కార్యక్రమాలు | 2 |
| వారానికి మొత్తం పీరియడ్లు (ఒక తరగతికి) | 48 |

### 8, 9, 10 తరగతులు

| విషయం/కృత్యం | వారానికి కేటాయించిన పీరియడ్లు (ఒక్కో తరగతికి) |
|---|---|
| (ఎ) కరిక్యులర్ (విద్యా విషయక) సబ్జక్టులు | |
| తెలుగు | 6 |
| హిందీ | 3 |
| ఆంగ్లం | 6 |
| గణితం | 8 |
| విజ్ఞాన శాస్త్రం (సామాన్యశాస్త్రం) | 8 (భౌతిక రసాయన శాస్త్రం - 4) (జీవశాస్త్రం - 4) |
| సాంఘిక శాస్త్రం | 6 |
| (బి) కో -కరిక్యులర్ సబ్జక్టులు | |
| కళా విద్య (చిత్రలేఖనం, కవిత్వం, నాటకం), సంగీతం-నాట్యం | 2 |
| శారీరక, ఆరోగ్య విద్య | 2 |
| పని విద్య/కంప్యూటర్ విద్య | 3 |
| నీతి విద్య | 1 |
| పరిసరాల విజ్ఞాన ప్రాజెక్టులు | 2 |
| గ్రంథాలయ పఠనం, వ్యాస, వక్తృత్వ, క్విజ్ మొదలగు కార్యక్రమాలు | 1 |
| వారానికి మొత్తం పీరియడ్లు (ఒక తరగతికి) | 48 |

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## జూన్ - 2012

## ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 12-06-2012 పాఠశాల పునఃప్రారంభం.
- ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేసి, కాలనిర్ణయ పట్టిక తయారుచేయాలి.
- CCE కి అనుగుణంగా కళావిద్య, పనివిద్య, శారీరకఆరోగ్య విద్య, సంగీతం-నాట్యం, నీతి విద్య, కంప్యూటర్ విద్య బాధ్యతలను పంచాలి.
- 13-06-2012 నుండి 15-06-2012 పాఠశాలలో సంస్థాగత ప్రణాళిక తయారీ, విద్యాసంవత్సరంలో సాధించాల్సిన ప్రగతి లక్ష్యాలను నిర్ధారించుకోవడం చేయాలి.
- 28-06-2012 పిల్లలకు పాఠ్యపుస్తకాలపంపిణీ చేయాలి.
- 18-06-2012 నుండి 02-07-2012 విద్యా పక్షోత్సవాలు నిర్వహించాలి. 6, 8 తరగతుల్లో మరియు ఇతర తరగతుల్లో పిల్లల్ని చేర్చుకోవడం, పాఠశాల వదిలివెళ్లేవారికి బదిలీ పత్రాలు ఇవ్వడం చేయాలి.
- 18-06-2012 నుండి 23-06-2012 వరకు పిల్లలకు ప్రతి సబ్జక్టులో ప్రారంభ పరీక్ష (బేస్ లైన్) సంబంధిత ఉపాధ్యాయులచే నిర్వహింపచేయాలి.
- 20-06-2012 నుండి 24-06-2012 వరకు ప్రారంభపరీక్ష ఫలితాల విశ్లేషణ, విద్యాప్రమాణాలు వారీగా పిల్లల ప్రగతి గుర్తించి, CCE రికార్డులో నమోదుచేయాలి.
- ఏ యే సామర్థ్యాల్లో పిల్లలు వెనుకబడ్డారో ప్రత్యామ్నాయ బోధనకు ప్రణాళిక తయారు చేసుకోవాలి.





గౌరవ భారత రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా పాటిల్ గారి నుండి ఇన్‌స్పైర్ అవార్డు స్వీకరిస్తున్న మెదక్ జిల్లా విద్యార్థిని ఎ. మానస

**పనిదినాలు : 17 రోజులు**


## జూన్ - 2012 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 1. ఆకాశం నిండా (9) | 1. శ్రీలు పొంగిన జీవగడ్డ (10)<br>2. అతిథి మర్యాద (9) | పద్య భాగం : 1. సుభాషిత రత్నాలు (8)<br>గద్య భాగం : 1. కవల పిల్లలు (8)<br>ఉపవాచకం : 1. వీరనారిఝాన్సీ లక్ష్మీభాయి (3) | పద్య భాగం : 1. శివధనుర్భంగం (6)<br>గద్య భాగం : 1. కోడి గుడ్డంత గోధుమగింజ (6)<br>గద్య భాగం : 2. అష్టావధానం (5) | పద్య భాగం : 1. మాతృవేదన (ఇతిహాస కవిత) (4)<br>గద్య భాగం : 1. బొండు మల్లెలు (కథానిక) (8) |
| హిందీ (ద్వితీయ భాష) | १. आम ले लो आम (०९) | १. मन करता है (०८)<br>२. सच्चा दोस्त (०८) | १. फूल की चाह (कविता) | १. राष्ट्र निशान (कविता) | १. तुलसी सुधा<br>२. शत्रु को प्रेमसे जीतो<br>३. जलियाँवाला बाग |
| ఆంగ్లము (తృతీయ భాష) | *Reading*: Peace and Harmony<br>***Poem:*** I want Peace<br>***Extensive Reading:*** Grand Contest in the Forest | *Reading*: The Town Mouse and the Country Mouse<br>***Poem:*** I The Town Child & The Country Child<br>***Extensive Reading:*** The New Blue Dress | ***Prose:*** Unit-1 The Deaf Friend<br>***Poem:*** The Moon<br>***Non-Detail:*** 1. Animals in the Train<br>***Work Book:*** Unit – I The Riddle of the Sphinx | ***Prose:*** Unit-1 An Unwanted Passenger<br>***Poem:*** If Mice could Roar<br>***Non-Detail:*** 1. The Wooden Bowl<br>***Work Book:*** Unit – I | ***Prose:*** Unit-1 The King and The Tamarind Drum<br>***Poem:*** Unwritten Registry<br>***Non-Detail:*** —<br>***Work Book:*** Unit – I |
| గణితం | 1. మన సంఖ్యలను తెలుసుకుందాం (13)<br>2. పూర్ణాంకాలు (6) | 1. పూర్ణ సంఖ్యలు (19) | వాస్తవ సంఖ్యలు - పునరావలోకనం | అంకగణితం | ప్రవచనాలు - సమితులు |
| భౌతిక, రసాయన శాస్త్రం | 1. మన ఆహారం (10) | 1. ఆహారంలోని అంశాలు (10) | మన విశ్వము (1.1-1.3)<br>పదార్థాలపై వేడిమి చర్య (1.1-1.3) | మన విశ్వము (1.0-1.2),<br>వాయుస్థితి (1.1-1.3) | ద్రవ్యమానం, మన విశ్వం గురుత్వాకర్షణ<br>శుద్ధ గతిక శాస్త్రం (1.1-3.3) పరమాణు నిర్మాణం |
| జీవశాస్త్రం | | | విజ్ఞానశాస్త్రం చరిత్ర పరిధి (1.1-1.2) | జీవుల వ్యవస్థ (1.1-1.2) | జీవన విధానాలు (1.1-1.3) |
| సాంఘీక శాస్త్రం | 1. మానచిత్రాల అధ్యయనం మరియు తయారీ (7)<br>2. గ్లోబు-భూమి నమూనా (7) | 1. వివిధరకాల పటాలను చదవడం (5)<br>2. వర్షం - నదులు (10) | **భూగోళశాస్త్రం:** భౌతిక భూగోళశాస్త్రం (1-5)<br>**చరిత్ర:** భారతదేశం-ఆధునిక ప్రపంచం (1-4)<br>**పౌరశాస్త్రం:** ప్రజాస్వామ్యం (1-5) | ***15 పీరియడ్లు***<br>**భూగోళ శాస్త్రం యూనిట్లు :**<br>I, II, III<br>**చరిత్ర:** యూనిట్ I, II | **భూగోళశాస్త్రం:** యూనిట్ - I<br>1, 2 పాఠాలు<br>**చరిత్ర:** యూనిట్ - I<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - I |
| కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య |
| నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |
| కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య |


## జూన్ - తరగతి వారీగా, విషయవారీగా ప్రారంభ పరీక్షలో విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం





6వ తరగతి





7వ తరగతి




8వ తరగతి




9వ తరగతి




10వ తరగతి

- 25-06-2012 పాఠశాల స్పోర్ట్స్, గైడ్సు యూనిట్‌ను రిజిస్టరు చేయించాలి.
- 26-06-2012 నుండి 30-06-2012 వరకు పాఠశాల గ్రంథాలయం, ప్రయోగశాల, బోధనాభ్యసన సామాగ్రిని వినియోగించడంకోసం సిద్ధంచేయాలి.
- బాలల సంఘాలను ఏర్పాటుచేసి, బాధ్యతల పంపిణీ చేయాలి.
- ప్రారంభ పరీక్ష ఫలితాల కోసం మరియు పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోడానికి వీలుగా CCE రిజిష్టరును సిద్ధం చేసుకోవాలి
- జూన్ చివరి వారంలో 2010-11 సంవత్సరానికి చెందిన జిల్లాస్థాయి INSPIREఅవార్డుల ప్రదర్శనల నిర్వహణ.

**బడిఈడు పిల్లల్ని బళ్లో చేర్పిద్దాం! వారందరికి నాణ్యమైన చదువును అందించే బాధ్యత వహిద్దాం!**

# ప్రార్థనా సమావేశం - నిర్వహణ - సూచనలు

## పాఠశాల ప్రార్థనా సమావేశం (అసెంబ్లి)లో ఈ కింది అంశాలు నిర్వహించాలి

1. వందేమాతరం
2. మా తెలుగుతల్లికి మల్లెపూదండ
3. విద్యార్థుల ప్రతిజ్ఞ
   సోమ, మంగళ (ప్రథమ భాషలో),
   బుధ, గురు (ద్వితీయ భాషలో), శుక్ర, శని (తృతీయ భాషలో)
4. సూక్తి
5. పచ్చదనం-పరిశుభ్రత, ఆరోగ్యంపై సూచనలు
6. నేటి వార్తలలోని ముఖ్యాంశాలు, స్థానిక వార్తలు
7. Thought for the day లేదా 'మా ప్రశ్న - మీ జవాబు' (GK ప్రశ్న)
8. ప్రధానోపాధ్యాయుల సందేశం, ముఖ్య ప్రకటనలు
9. జాతీయ గీతం

### సూచనలు :

1. మొదటి గంటకే ఉపాధ్యాయులు, విద్యార్థులందరు అసెంబ్లీకి సమావేశమవ్వాలి. రెండవ గంటకు అసెంబ్లీ ప్రారంభమవ్వాలి.
2. అసెంబ్లీకి ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరు కావాలి. ఆయా తరగతులవారీగా విద్యార్థులు క్రమశిక్షణతో, వరుస క్రమంలో ఉండేట్లు తరగతి ఉపాధ్యాయులు చూడాలి.
3. నేటిసూక్తి కోసం 'సూక్తి సుధ'లోనివి గాని, సేకరించిన సూక్తులుగాని, రోజుకు ఒకటి చొప్పన ప్రార్థనా సమయంలో ఉపాధ్యాయులు / విద్యార్థులు వినిపించాలి సంక్షిప్తంగా దాని గురించి వివరించాలి.
4. ప్రధానోపాధ్యాయుల సందేశంకోసం కేటాయించిన సమయంలో ప్రతిరోజు ఒక్కోవిషయంపై అనగా జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, పర్యావరణం మొదలగు అంశాలపై పిల్లలతోగాని, ఉపాధ్యాయులతోగాని మాట్లాడించాలి.
5. ఉపాధ్యాయులు ప్రార్థనలో విధిగా పాల్గొనాలి. ఉపాధ్యాయులు ఏ కారణం చేతనైనా ప్రార్థనకు హాజరుకాకపోతే వారు ఉదయంపూట సి.ఎల్ (CL) లేదా అర్హతగల్గిన సెలవు పెట్టాలి.

### ఇతర సూచనలు :

- RTE 2009 చట్టం ప్రకారం, ప్రభుత్వం నుండి వచ్చిన ఉత్తర్వులు లేకుండా ఏ ఉపాధ్యాయుడూ కూడా పాఠశాల పనిదినాలలో పాఠశాలకు గైర్హాజరు కారాదు. అనారోగ్య పరిస్థితులలో వైద్య ధృవీకరణ పత్రంతోపాటు సెలవు నియమావళిననుసరించి అధికారుల అనుమతితో సెలవు పొందాలి.
- ఉపాధ్యాయులు సెలవు రోజుల్లో పనిచేస్తున్న ప్రాంతాన్ని విడిచి వెళ్లవలసి వస్తే, ప్రధానోపాధ్యాయుల అనుమతి పొందాలి. తమ చిరునామాను అనుమతి పత్రంలో సెలవు పత్రంలో స్పష్టంగా రాయాలి. ఇది ప్రధానోపాధ్యాయులకు కూడా వర్తిస్తుంది. ప్రధానోపాధ్యాయులు సంబంధిత పర్యవేక్షణాధికారి (MEO/DyEO) అనుమతి పొందాలి.
- ప్రధానోపాధ్యాయులు కూడా సంబంధిత పర్యవేక్షణాధికారి నుండి అనుమతి ఉత్తర్వులు లేదా ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా పనిదినాలలో పాఠశాలను వదలి వెళ్లరాదు. ప్రభుత్వ అనుమతితో ఏవైనా సమావేశాలకు హాజరై సమావేశానంతరం సంబంధిత అధికారుల నుండి ఉపస్థితి పత్రం తీసుకొనిరావాలి. ఇది ఉపాధ్యాయులకు కూడా వర్తిస్తుంది. (డైరెక్టరు గారి ఉత్తర్వు సంఖ్య 3529/డిపిఐపి/బి2/2004, తేది 20.08.05 ప్రకారం)
- మాసవారీగా నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు విధిగా హాజరుకావాలి. అయితే పాఠశాలలను ఈ కారణంగా మూసివేయుటకు వీలులేదు. అంటే ఒక మాస సమావేశానికి గాని, శిక్షణకుగాని 50 శాతానికి మించి ఉపాధ్యాయులను డిప్యూట్ చేయరాదు. ఒకవేళ ఉపాధ్యాయుడు ఆ సమావేశానికి హాజరు కానట్లయితే, అతను/ఆమె అదే మండలంలోని ఇతర స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరుకావాలి.
- విద్యా ప్రమాణాల సాధనకు అనుకూలంగా ప్రణాళిక రూపొందించుకొని, సామగ్రి తయారు చేసుకొని వాటిని వినియోగిస్తూ బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## జులై - 2012

## ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- అన్ని సబ్జక్టులలో విద్యాప్రమాణాలకు అనుగుణంగా పిల్లలు దేంట్లో వెనుకబడ్డారో గుర్తించి ప్రత్యామ్నాయ బోధన నిర్వహించాలి.
- 11-07-2012 ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా పిల్లలకు వ్యాసరచన, వక్తృత్వపోటీల నిర్వహించాలి.
- 3వ వారంలో 9, 10 తరగతులకు మొదటి యూనిట్ టెస్టు నిర్వహించాలి. అసైన్‌మెంటుగా ప్రాజెక్టు పనిని ఇవ్వాలి.
- 9, 10 తరగతులకు అసైన్‌మెంట్, యూనిట్ పరీక్ష కలిపి మొదటి యూనిట్ ఫలితాలను నమోదు చేయాలి.
- జులై వరకు పూర్తయిన పాఠాలు / యూనిట్‌లలో అన్ని సబ్జక్టులలో విద్యాప్రమాణాల వారీగా పిల్లల ప్రగతిని CCE రిజిష్టరులో నమోదుచేయడం.
- జులై చివరి వారంలో 6, 7, 8 తరగతులలో మొదటి నిర్మాణాత్మక మూల్యాంకన ఫలితాలను CCE రిజిష్టరులో నమోదుచేయాలి.
- 31-07-2012 న పాఠశాలలోతల్లిదండ్రులతో SMC సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిని తెలియజేయాలి.
- 29-07-2012 రోజున ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి మొదటి ఫార్మాటివ్/ మొదటి యూనిట్ ఫలితాల పైసమీక్షించాలి. తదుపరి $FA_2$ / Unit 2 కు లక్ష్యాలను నిర్ధారించాలి.




పాఠశాల విద్యా కార్యక్రమాల సమీక్షలో రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రిగారు మరియు విద్యాశాఖమంత్రి వర్యులు

## పనిదినాలు : 25 రోజులు


## జులై - 2012 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 2. జారిన గుండె (9)<br>3. మణిపూసలు (10) | 3. మేలిమి ముత్యాలు (10)<br>4. ప్రకృతి ఒడిలో (9)<br>5. అద్భుతమైన సెలవులు (ఉపవాచకం) (3) | పద్య భాగం : 2. మతిహీనుడు (9)<br>గద్య భాగం : 2. అంధుల లిపి నిర్మాత - లూయి బ్రెయిల్(9)<br>ఉపవాచకం : 1. వీరనారి ఝాన్సీ లక్ష్మీభాయి (3) | పద్య భాగం : 2. కాశీపట్టణ విశిష్ఠత (10)<br>గద్య భాగం : 2. అష్టావధానం (10)<br>ఉపవాచకం : 1. ఆదర్శ చక్రవర్తి - ఆంధ్రభోజుడు (3) | పద్య భాగం : 2. జడివాన (వర్ణన) (8)<br>పద్య భాగం : 3. ప్రవరుని స్వగతం (ప్రబంధ కవిత) (8)<br>గద్య భాగం : 2. అంపకాలు (గల్పిక) (1-10వ పేజీ వరకు) (8) |
| హిందీ (ద్వితీయ భాష) | २. हमार गाँव (०९)<br>३. रेलवे स्टेशन (०९) | ३. कंजूस सेठ (०८)<br>४. हिंदी दिवस (०८) | २. जैसे को तैसा<br>३. अभ्यास का महत्व<br>४. हमारा स्वास्थ्य | २. प्रायश्चित<br>३. कबीर के दोहे (कविता)<br>१. कल्याण का खजाना | २. मीरा के पद<br>२. इन्द्र सभा<br>२. कृष्णा नदी |
| ఆంగ్లము (తృతీయ భాష) | ***Reading***: Peace and Harmony The Lost Casket<br>***Poem:*** I want Peace In the Bazaars of Hyderabad<br>***Extensive Reading:*** Grand Contest in the Forest Tygaraja, the immortal Musician | ***Reading***: The Town Mouse and the Country Mouse C.V. Raman, the Pride of India<br>***Poem:*** I The Town Child & The Country Child It's Change<br>***Extensive Reading:*** The New Blue Dress Susruta, an Ancient Plastic Surgeon | ***Prose:*** Unit-2 The Kangaroo<br>***Poem:*** —<br>***Non-Detail:*** 2. The Golden Apples<br>***Work Book:*** Unit –II | ***Prose:*** Unit-2 Keeping Cool<br>***Poem:*** —<br>***Non-Detail:*** 2. Ripvan Winkle<br>***Work Book:***Unit – II | ***Prose:*** Unit-2 Polya, Unit – 3 Chipko<br>***Poem:*** — Jimmy Jet and his TV Set<br>***Non-Detail:*** 1. Antonio Signs a Bond<br>***Work Book:*** Unit – II & III |
| గణితం | 2. పూర్ణాంకాలు (6)<br>3. సంఖ్యలతో ఆడుకొందాం (20)<br>4. ప్రాథమిక జ్యామితీయ భావనలు (1) | 1. పూర్ణ సంఖ్యలు (2)<br>2. భిన్నాలు, దశాంశాలు మరియు అకరణీయ సంఖ్యలు (25) | వ్యాపారగణితం - క్షేత్రగణితం | అంకగణితం | ప్రమేయాలు - సాంఖ్యక శాస్త్రం |
| భౌతిక, రసాయన శాస్త్రం | 2. అయస్కాంతాలతో ఆటలు (12)<br>3. వర్షం ఎక్కడి నుండి వస్తుంది? (10) | 2. ఆమ్లాలు - క్షారాలు (10)<br>3. పట్టు - ఉన్ని (10) | కొలతలు, సంకేతాలు, ఫార్ములాలు మరియు సమీకరణాలు | కొలతలు, శుద్ధ గతిక శాస్త్రం, పరమాణు - నిర్మాణము (2.1-2.5) | గతి శాస్త్రం, విద్యుదయస్కాంత వర్ణపటం, ధ్వని, పరమాణు నిర్మాణం, రసాయన బంధం |
| జీవశాస్త్రం | | | 1. విజ్ఞానశాస్త్ర చరిత్ర - పరిధి (1.3-1.6)<br>2. సూక్ష్మజీవుల ప్రపంచం (2.1) | 1. జీవుల వ్యవస్థ (1.3-1.6)<br>2. జీవన విధానాలు (2.1) | జీవన విధానాలు (1.4-1.9) |
| సాంఘిక శాస్త్రం | 3. ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి వరకు-ఆదిమానవులు (8)<br>4. ఆంధ్రప్రదేశ్-ప్రధాన భూస్వరూపాలు (పార్టు A & B)<br>కృష్ణా డెల్టాలోని ఒక గ్రామం- పెనమకూరు (10) | 3. చెరువులు - భూగర్భ జలాలు (6)<br>4. మహాసముద్రాలు - చేపలు పట్టుట (6)<br>5. యూరప్ (10) | ***22 పీరియడ్లు***<br>**భూగోళశాస్త్రం:** ___<br>**చరిత్ర:** భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపన (1-4)<br>**పౌరశాస్త్రం:** ___<br>**అర్థశాస్త్రం:** ఆర్థికశాస్త్ర మౌలిక భావనలు (1-3) | ***22 పీరియడ్లు***<br>**భూగోళశాస్త్రం:** యూనిట్ - IV<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - I<br>యూనిట్ - II, 1వ పాఠం<br>**అర్థశాస్త్రం:** యూనిట్ - I, II | **భూగోళశాస్త్రం:** యూనిట్ - I<br>3,4,5 పాఠాలు<br>**చరిత్ర:** యూనిట్ - II,<br>యూనిట్ - III 1,2,3,4 పాఠాలు<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - II<br>అర్థశాస్త్రం: యూనిట్ - I |
| కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య |
| నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |
| కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య |


## జులై - తరగతి వారీగా, విషయవారీగా $FA_1$లో, విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం





6వ తరగతి





7వ తరగతి




8వ తరగతి




9వ తరగతి




10వ తరగతి

- జులై రెండవ వారంలో వారంరోజులపాటు వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించి చెట్లను నాటాలి. వాటి సంరక్షణకు ఏర్పాట్లు చేయాలి.
- జులై మూడవ వారంలో జిల్లాస్థాయిలో INSPIRE అవార్డుల ప్రదర్శన నిర్వహణకు ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనకు పంపుటకు తగిన ఏర్పాటు చేసుకోవడం.
- 2012-13 సంవత్సరానికిగాను 12వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా విద్యార్థులను ఎంపికచేసి జిల్లావిద్యాధికారి ద్వారా SCERT కి INSPIRE అవార్డుల కోసం సమాచారం పంపాలి.
- 02-07-2012న పాఠశాలలో ఉన్న పిల్లలందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. అలాగే "Deworming cum Handwashing day" లో భాగంగా పిల్లలందరికి మాత్రలు ఇవ్వడానికి ఎన్ని మాత్రలు కావాలో మండల ఆరోగ్య కేంద్రాలకు తెలియచేయాలి.

**తెలుసుకోవాలనే కోరిక విషయాలను శోధించడానికి పురికొల్పుతుంది**

# కాలనిర్ణయ పట్టిక (Time Table) - సూచనలు

## ఈ సూచనలు అన్ని పాఠశాలలకు (గ్రామీణ, పట్టణ, జంటనగరాలు, జిల్లా కేంద్రాలలో ఉన్న పాఠశాలలకు) వర్తిస్తాయి.

- పాఠశాల పనిదినాలు విద్యాసంవత్సరంలో 220 రోజులకు తగ్గరాదు.
- ఉపాధ్యాయుని పనిభారం (Work Load) వారంనకు (బాలల విద్యాహక్కు చట్టం - 2009ననుసరించి) 45 గంటలు. (బోధనాభ్యసన కార్యక్రమాల తయారీతో సహా)
- ఉపాధ్యాయులు తమ తరగతికి చెందిన కాలనిర్ణయ పట్టికను తరగతి గదిలో ప్రదర్శించాలి. ప్రధానోపాధ్యాయుని వద్ద అన్ని తరగతులకు చెందిన కాలనిర్ణయ పట్టికలు అందుబాటులో ఉండాలి.
- అన్ని పాఠశాలలు కాలనిర్ణయ పట్టికలో ఇవ్వబడిన సమయాలు పాటించాలి.
- పిల్లలను కంప్యూటర్ ఆధారిత అభ్యసనం (CAL Programme) కార్యక్రమానికి పంపిస్తే తరగతి వారీ కాలనిర్ణయపట్టికలో దీన్ని పొందుపరచాలి.
- ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడు తనకు సంబంధించిన సబ్జెక్టును (గ్రాడ్యుయేషన్‌లో చదివిన ఆప్షనల్ సబ్జెక్టు) పాఠశాలలో ఉన్న అత్యున్నత తరగతికి బోధించాలి. ప్రధానోపాధ్యాయుడు వారంనకు కనీసం ఎనిమిది (8) పీరియడ్లు బోధించాలి.

  ఉదాహరణ 1: ఒక ఉన్నత పాఠశాలలో 6 నుండి 10 తరగతులున్నాయి. అయినా, ప్రధానోపాధ్యాయుడు అతని సబ్జెక్టు గ్రాడ్యుయేషన్ (B.A.)లో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్ అయినా అతడు 10వ తరగతికి సాంఘిక శాస్త్రం (6 పీరియడ్లు) బోధించాలి. మిగతా రెండు (లేక అంతకంటే ఎక్కువ) పీరియడ్లు ఇతర తరగతులకు కో కరిక్యులర్ సబ్జెక్టులు బోధించవచ్చు (6వ తరగతికి ఒక పీరియడ్, మిగతా తరగతుల్లో కనీసం ఒక పీరియడ్).

  ఉదాహరణ 2: ఒక ఉన్నత పాఠశాలలో 6 నుండి 10 తరగతులున్నాయి. అయినా, ప్రధానోపాధ్యాయుడు అతని సబ్జెక్టు B.Sc. (B.Z.C) B.Ed. అయినపుడు అతడు 10వ తరగతికి జీవశాస్త్రం 4 పీరియడ్లు బోధించాలి. మిగతా 4 (లేక అంతకంటే ఎక్కువ) పీరియడ్లు ఇతర తరగతుల సబ్జెక్టులు (కరిక్యులర్ లేక కో-కరిక్యులర్) బోధించవచ్చు.
- ఒక ఉపాధ్యాయునికి సాధ్యమైనంత వరకు వారంనకు 30 పీరియడ్లు (విద్యా విషయక సబ్జెక్టులు) మించి ఇవ్వరాదు. ఉపాధ్యాయులకు వారు చదివిన (ఇంటర్, గ్రాడ్యుయేషన్ సబ్జెక్టులు బి.ఎడ్ మెథడాలజీ సబ్జెక్టులను బట్టి వారికి) సబ్జెక్టులు కాలనిర్ణయ పట్టికలో కేటాయించాలి. భాషా పండితులు (ద్వితీయ భాష) వారికి వారు 10వ తరగతిలో చదివిన సబ్జెక్టులు కూడా అవసరమైతే కేటాయించవచ్చు.

  ఉదాహరణ 1: ఒక స్కూల్ అసిస్టెంట్ (గణితం) ఉపాధ్యాయునికి అతని విద్యార్హతలు B.Sc. (M.P.C) B.Ed. (గణితం, భౌతిక రసాయన శాస్త్రం) అయిన 8, 9, 10 తరగతుల గణితంతో పాటు 6, 7 తరగతుల సామాన్యశాస్త్ర సబ్జెక్టు కూడా కేటాయించవచ్చు (అవసరమైతే). అయితే మొత్తం పీరియడ్లు సాధ్యమైనంత వరకు వారంనకు 30 పీరియడ్లు మించరాదు.

  ఉదాహరణ 2: ఒక స్కూల్ అసిస్టెంట్ (భౌతిక రసాయన శాస్త్రం) ఉపాధ్యాయునికి అతని విద్యార్హతలు B.Sc. (M.P.C) B.Ed. (గణితం, భౌతిక రసాయన శాస్త్రం) అయిన అతనికి 8, 9, 10 తరగతుల భౌతిక రసాయన శాస్త్ర పీరియడ్లు కేటాయించవచ్చు. అవసరమైతే 6 నుండి 9 తరగతులలో ఏదేని 1 లేదా 2 లేదా 3 గణిత పీరియడ్లు కూడా కేటాయించవచ్చు. అయితే మొత్తం పీరియడ్లు సాధ్యమైనంత వరకు వారంనకు 30 పీరియడ్లు మించరాదు.

  ఉదాహరణ 3: ఒక స్కూల్ అసిస్టెంట్ (ఆంగ్లం) ఉపాధ్యాయునికి అతని విద్యార్హతలు M.A. (English), B.Sc. (B.Z.C) B.Ed. (ఆంగ్లం & జీవశాస్త్రం) అయిన అతనికి ఆంగ్లంతో పాటు అవసరమైతే 6, 7 తరగతులకు సామాన్యశాస్త్రం లేక 8, 9 తరగతులకు జీవశాస్త్రం కూడా కేటాయించవచ్చు.
- తెలుగు, భాషా ఉపాధ్యాయులు ఆ పాఠశాలలో రెండు మాధ్యమాలు ఉండి తెలుగు ద్వితీయ భాషగా ఉంటే ప్రథమ భాష తెలుగుతో పాటు ద్వితీయ భాష తెలుగు కూడా కేటాయించవచ్చు.
- కో - కరిక్యులర్ సబ్జెక్టులు (కళావిద్య, పని విద్య - కంప్యూటర్ విద్య, నీతి విద్య, గ్రంథాలయ మొదలగు పీరియడ్లు) అందరి ఉపాధ్యాయులకు వారి వారి సామర్థ్యాలను బట్టి కేటాయించాలి. విద్యా విషయక సబ్జెక్టుల భారత్వం తక్కువ ఉన్న వారికి కేటాయించాలి.
- పని విద్య / కంప్యూటర్ విద్య : ఒక తరగతిని రెండు గ్రూపులుగా విభజించి సగం విద్యార్థులను "పనివిద్య"కు, మిగతా సగం "కంప్యూటర్ విద్య"కు ఒక పీరియడ్‌లో కేటాయించాలి. రొటేషన్ పద్ధతిలో నెలకు లేక రెండు నెలలకు విద్యార్థులను ఒక సబ్జెక్టుకు కేటాయించవచ్చు.

  ఉదాహరణ: జూన్, జులైలో "కంప్యూటర్ విద్య"ను ఒక గ్రూపుకు కేటాయిస్తే, ఆ గ్రూపుకు "పని విద్య"ను ఆగష్టు, సెప్టెంబర్ మాసాలకు కేటాయించవచ్చు. ఇదే పద్ధతి గ్రంథాలయ పఠనం / వ్యాస, వక్తృత్వ/ క్విజ్ కార్యక్రమాలకు వర్తింపజేసుకోవచ్చును.
- విజ్ఞానశాస్త్ర పీరియడ్లు రెగ్యులర్ బోధనతోపాటు ప్రాజెక్టు వర్కు, ల్యాబోరేటరీ వర్కు, ప్రయోగాలు, పరిశీలనలు కూడా కలిగి ఉండవచ్చు.
- తెలుగు, గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘికశాస్త్రం, హిందీ, ఆంగ్లం సబ్జెక్టుల వలనే ఆరోగ్యం, ఆటలు, పని విద్య, కళలు మొదలైన వాటిని కూడా సబ్జెక్టులుగానే (కో-కరిక్యులర్) భావించాలి. వాటికి కేటాయించిన పీరియడ్లలో తప్పని సరిగా వీటిపై పిల్లలకు అభ్యసనం కల్పించాలి.
- పాఠశాల ప్రార్థనా సమావేశం ముగిసిన ఐదు నిముషాలలోపునే ప్రధానోపాధ్యాయులు ఆ రోజు అనుపస్థితులైన ఉపాధ్యాయులకు చెందిన తరగతులకు మొదటి పీరియడ్ ప్రారంభ సమయానికే తాత్కాలికలో కాలనిర్ణయ పట్టికను రూపొందించి (Substitution) రిజిష్టరులో నమోదుచేసి బోధనాబాధ్యతలు కేటాయించాలి. ఎట్టి పరిస్థితులలోను విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయుడు లేకుండా ఉండరాదు.
- పాఠశాల గ్రంథాలయ పుస్తకాలను పిల్లలతో చదివించాలి. పిల్లలు ఇంటికి పుస్తకాలను తీసికెళ్లి చదివేలా లేదా భోజన విరామ సమయంలో చదివేలా ప్రోత్సహించాలి.
- ఒక విషయం (ఒక తరగతి/ సెక్షన్ సంబంధించి) మొత్తం ఒకే ఉపాధ్యాయునికి కేటాయించాలి. దానిని ఇద్దరి మధ్య పంచరాదు. అయితే 8, 9, 10 తరగతి సైన్సుకు మాత్రం, జీవశాస్త్రం, భౌతిక రసాయన శాస్త్రంలను వేర్వేరు సబ్జెక్టులుగా భావించాలి.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

# ఆగష్టు - 2012

## ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు:

- రెండవ వారంలో పిల్లలకు దేశభక్తి గేయాలు, పాటలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించాలి.
- 15-08-2012 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలి. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు, సంస్కృత కార్యక్రమాలు నిర్వహించాలి.
- 3వ వారంలో 9, 10 తరగతులకు ఎండవ యూనిట్ పరీక్ష నిర్వహించడం. అసైన్‌మెంటుగా ప్రాజెక్టు పని ఇవ్వాలి.
- 9, 10 తరగతుల పిల్లలకు 4వ వారంలో నిర్వహించిన రెండవయూనిట్ పరీక్ష జవాబు పత్రాలను పరిశీలించి ఫలితాలను రికార్డుల్లో నమోదుచేయాలి.
- 5-08-2012 న ఉపకారవేతనాలకై ప్రతిపాదనలను సాంఘిక సంక్షేమ శాఖకుపంపాలి.




మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం - 2011ను ఆవిష్కరించడం.

## పనిదినాలు : 17 రోజులు

## ఆగష్టు - 2012 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 4. త్యాగం (ఉపవాచకం) (3)<br>5. స్నేహబంధం (9) | 6. శిల్పి (9)<br>7. భూదానం (0) | పద్య భాగం : 3. చల్లులారగించుట (8)<br>గద్య భాగం : 3. హాస్యం (7)<br>ఉపవాచకం : 1. వీరనారి ఝాన్సీ లక్ష్మీభాయి (2) | పద్య భాగం : 3. పితృవియోగ వేదన (8)<br>గద్య భాగం : 3. కొమర్రాజు లక్ష్మణరావు - భాషాసేవ (7)<br>ఉపవాచకం : 2. స్వశక్తి నిదర్శనం-సత్యలింగం నాయకర్ (2) | పద్య భాగం : 4. సుభాషితాలు (8)<br>గద్య భాగం : 3. రిప్ వాన్‌వింకిల్ (కల్పనా వ్యాసం) (6)<br>గద్య భాగం : 4. చేనేత దృక్పథం (వార్తా వ్యాఖ్య) (11-25వ పేజీ వరకు)(5) |
| హిందీ (ద్వితీయ భాష) | ४. बाज़ार (०९) | ५. आसमान गिरा (०८)<br>६. छुट्टी - पत्र (०८) | ५. पशु-पक्षी<br>६. पत्र-लेखन<br>१४. रक्षा बंधन (कविता) | ४. पत्र-लेखन<br>५. चन्दशेखर आजाद, ६. सूरदास के पद (कविता)<br>२. मूर्ख राजा | ३. रहीम के दोहे<br>३. अपनी कमाई, ४. पत्र लेखन, ५. भारत में कृषि |
| ఆంగ్లము (తృతీయ భాష) | ***Reading***: The Lost Casket<br>What Can a Dollar and Eleven Cents Do? An Adventure<br>***Poem:*** In the Bazaars of Hyderabad. A Nation's Strength.<br>The Naughty Boy<br>***Extensive Reading:*** Tygaraja, the immortal Musician. Wilma Rudolph. Robinson Crusoe | ***Reading***: C.V. Raman, the Pride of India. Puru, the Brave<br>***Poem:*** I. It's Change. The Magic of Silk<br>***Extensive Reading:*** Susruta, an Ancient Plastic Surgeon.<br>Home They Brought Her Warrior Dead | ***Prose:*** Unit-3 The Lady with the Lamp<br>***Poem:*** The Elephant<br>***Non-Detail:*** 3. The Sun Flower<br>***Work Book:*** Unit – III | ***Prose:*** Unit-3 A Visit to the Doctor<br>***Poem:*** Intelligence Test<br>***Non-Detail:*** 3. A Great Man<br>***Work Book:*** Unit – III | ***Prose:*** Unit-4 My Financial Career.<br>Vnit-5 A Test of True Love<br>***Poem:*** Bangle Sellers<br>***Non-Detail:*** 2. Portia Doesn't like her Suitors<br>***Work Book:*** Unit – IV & V |
| గణితం | 4. ప్రాథమిక జ్యామితీయ భావనలు (19)<br>5. రేఖలు మరియు కోణముల కొలతలు (12) | 2. భిన్నాలు, దశాంశాలు మరియు అకరణీయ సంఖ్యలు (7)<br>3. సామాన్య సమీకరణాలు (11), 4. రేఖలు - కోణములు12)<br>5. త్రిభుజము ధర్మాలు (1) | క్షేత్ర గణితం, సమితులు - సంబంధాలు | ఘాతాంకాలు, బీజీయ సమాసాలు, సాంఖ్యకశాస్త్రము, గణన | శ్రేఢులు, రేఖాగణితం |
| భౌతిక, రసాయన శాస్త్రం | 4. జంతువులు ఏమి తింటాయి? (13)<br>5. పదార్థాలు - వస్తువులు (12) | 4. చలనం - కాలం (11)<br>5. ఉష్ణం (12) | శుద్ధ గతిక శాస్త్రం, గతి శాస్త్రం, రసాయన చర్యలలో రకాలు | గతి శాస్త్రం, రసాయన బంధం | కాంతి, అయస్కాంతత్వం, మూలకాల వర్గీకరణ, క్షారమృత్తిక లోహాలు |
| జీవశాస్త్రం | | | 2. సూక్ష్మజీవుల ప్రపంచం (2.2-2.4) | 2. జీవన విధానాలు (2.2-2.8) | జీవన విధానాలు (1.10-1.14)<br>నియంత్రణ సమన్వయము (2.1-2.2) |
| సాంఘీక శాస్త్రం | 5. సలకం చెరువు - పీఠభూమిలో ఒక గ్రామం (8)<br>6. కూనవరం - కొండల మీదున్న గిరిజన గ్రామాలు (8)<br>7. నేటి వ్యవసాయం (6) | 6. ఫ్రాన్స్ - ఒక ఐరోపా దేశం (7)<br>7. ఆఫ్రికా (7)<br>8. నైజీరియా - ఆఫ్రికాలో ఒక దేశం (5) | ***19 పీరియడ్లు***<br>**భూగోళశాస్త్రం:** అంటార్కిటికా ఖండం<br>**చరిత్ర:** భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపన (5-6), బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లు (1-3)<br>**పౌరశాస్త్రం:** సామ్యవాదం-భారతదేశం (1-5)<br>**అర్థశాస్త్రం:** ఉత్పత్తికిసంబంధించిన మౌలిక అంశాలు | ***19 పీరియడ్లు***<br>**భూగోళశాస్త్రం:** యూనిట్ - V<br>**చరిత్ర:** యూనిట్ - III - 1 నుండి 5 పాఠ్యాంశాలు<br>**పౌరశాస్త్రం:** యూనిట్ II 2వ పాఠ్యాంశం<br>**అర్థశాస్త్రం:** యూనిట్ - III 1, 2 పాఠ్యాంశాలు | **భూగోళశాస్త్రం:** యూనిట్ - I 6,7 పాఠాలు<br>**చరిత్ర:** యూనిట్ - III - 5,6,7,8,9 పాఠాలు<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - III |
| కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య |
| నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |
| కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య |



- ఉపాధ్యాయులందరు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకావాలి.
- 6, 7, 8 తరగతులలో ఆగష్టు మాసంలో పూర్తయిన పాఠాలకు విద్యాప్రమాణాల ఆధారంగా ఉపాధ్యాయులడైరీలో ప్రగతి నమోదుచేయాలి.
- నెలలో చివరి శనివారం రోజున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించాలి, తరువాత మాసానికి లక్ష్యాలను నిర్ధారించాలి.
- ఆగష్టు మొదటివారంలో పిల్లలకు అసైన్‌మెంటుగా ప్రాజెక్టుపని ఇవ్వాలి.
- జిల్లాలో నిర్వహించబడే ఇయర్ ఆఫ్ మాథమాటిక్స్ సైన్సు సెమినార్‌కు విద్యార్థులను ఎంపిక చేసి పంపాలి.
- వారానికి రెండుసార్లు పిల్లందరిచే మాస్‌డ్రిల్లు నిర్వహించాలి.

**సిలబస్ పూర్తి చేయడం అంటే పాఠాలు పూర్తి చేయడం కాదు, పిల్లలంతా నిర్దేశించిన సామర్థ్యాలు సాధించడం**

# ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచనలు

## విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ఉపాధ్యాయుల విధులు, భాధ్యతలు.

- అధ్యాయం-2, సెక్షన్-4 ప్రకారం ఆరు సంవత్సరాల వయస్సు పై బడిన పిల్లలు ఎవరైనా పాఠశాలలో చేరకపోతే, చేరి ఎలిమెంటరీ విద్యను పూర్తి చేసుకోకపోతే అతడు ఆ వయస్సుకు తగిన తరగతిలో తప్పక ప్రవేశం కల్పించాలి. ఐతే వయోపరిమితికి అనుగుణంగా తరగతిలో ప్రవేశం పొందిన పిల్లలు ఆ తరగతిలోని ఇతర పిల్లలతో సమాన స్థాయిని పొందడానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. ఇందుకు కాల పరిమితిని నిర్ణయించాలి.

- సెక్షన్-16 ప్రకారం ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేంత వరకు పాఠశాలలో చేరిన ఏ విద్యార్థిని కూడా ఒకే తరగతిలో నిలిపివేయడంగాని, పాఠశాల నుండి తొలగించడంగాని చేయరాదు.

- సెక్షన్-17 ప్రకారం ఏ విద్యార్థిని కూడా శారీరకంగా, మానసికంగా దండించకూడదు.

- సెక్షన్-23 ప్రకారం NCTE నిర్ధేశించిన విద్యార్హతలు (NCTE Notification dated 23-08-2010) కలిగిన వారే ఉపాధ్యాయులుగా పనిచేయడానికి అర్హులు.

- సెక్షన్-24 ప్రకారం ఉపాధ్యాయులు బడికి సకాలంలో హాజరు కావాలి. నిర్ణీత సమయంలో సిలబస్‌ను పూర్తిచేయాలి. పిల్లలు నేర్చుకునే సామర్థ్యాన్ని అంచనా వేయాలి. అవసరాన్ని బట్టి అదనపు తరగతులకు బోధన నిర్వహించాలి.

- సెక్షన్-29లో సూచించిన విధంగా ఉపాధ్యాయులు విద్యా ప్రణాళికను పూర్తిచేయాలి. అట్లే ఈ సెక్షన్ ప్రకారం విద్యావిషయక సాధికార సంస్థ విద్యా ప్రణాళిక, మూల్యాంకన కార్యక్రమాలను రూపొందించేటపుడు కింది అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

  - రాజ్యాంగంలో పొందుపరచిన విలువలకు అనుగుణంగా ఉండాలి.
  - విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి వీలుగా ఉండాలి.
  - పిల్లల జ్ఞానాన్ని, నైపుణ్యాలను, సామర్థ్యాలను, వైఖరులను పెంపొందించాలి.
  - పిల్లల శారీరక, మానసిక శక్తులను సంపూర్ణంగా అభివృద్ధి పరచాలి.
  - కృత్యాలు, పరిశోధన, అన్వేషణల ఆధారంగా విద్యార్థి స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇచ్చే శిశు కేంద్రీకృత పద్ధతిలో అభ్యసనం జరగాలి.
  - వీలైనంత మేరకు పిల్లల మాతృభాష మాధ్యమం ద్వారానే విద్యాబోధన జరగాలి.
  - భయం లేకుండా విద్యార్థి స్వేచ్ఛగా తన అభిప్రాయాలను వ్యక్తికరించగలిగే వాతావరణాన్ని కల్పించాలి.
  - నిరంతర సమగ్ర మూల్యాంకనం సాయంతో పిల్లల జ్ఞానం, అవగాహన, శక్తియుక్తుల వినియోగాన్ని అంచనా వేయాలి.
  - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికిగాను రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (SCERT) ఈ విషయాలపై విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం విద్యా విషయక సాధికారక సంస్థ.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## సెప్టెంబర్ - 2012

## ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 05-09-2012 న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించాలి.
- 08-09-2012 న అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించాలి. ఇందుకోసం పిల్లలకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి.
- 14-09-2012 న "హిందీ దివస్" సందర్భంగా పాఠశాలలో హిందీ ప్రాముఖ్యతను వివరించడం, పిల్లలకు హిందీలో వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించడం చేయాలి.
- ఆగష్టు, సెప్టెంబరు మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధారంగా భాషాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టాలి.
- సెప్టెంబర్ చివరి వారంలో 6, 7, 8 తరగతులకు రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_2$) ఫలితాలను CCE రిజిష్టరులో నమోదుచేయాలి.
- 30-09-2012న పాఠశాలలో తల్లిదండ్రులతో SMC సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిని తెలియజేయడం.
- 30-09-2012లోగా పై అధికారులకు పంపడానికి డైస్ ఫారాలను పూరించాలి. మండల కేంద్రానికి పంపాలి.




## పనిదినాలు : 23 రోజులు


## సెప్టెంబర్ - 2012 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 6. మ్రోగిన గంటలు (10)<br>7. క్రీడావార్త (10) | 8. పిల్లలకో ఉత్తరం (8)<br>9. ప్రకటన (9) | పద్య భాగం : 4. బాల్యోపచారాలు<br>గద్య భాగం : 4. మూడు తరాలు<br>ఉపవాచకం : 2. ఉక్కుమనిషి - సర్దార్ వల్లభాయి పటేల్ | పద్య భాగం : 4. పారిజాతాపహరణం<br>గద్య భాగం : 4. ఆశ - నిరాశ<br>ఉపవాచకం : 3. మేధావులలో మేటి - మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ | పద్య భాగం : 5. సందేశం (ఆధునిక పద్యం)<br>గద్య భాగం : 5. వదరుబోతు (పీఠిక)<br>(26-34వ పేజీ వరకు) |
| హిందీ (ద్వితీయ భాష) | ५. मेरा परिवार (०९)<br>६. चिड़िया घर (०९)<br>७. मैदान (०९) | ७. स्वच्छता और स्वास्थ्य (०८) | ८. शंख और सीप<br>-<br>- | ७. पर्यावरण प्रदूषण<br>-<br>३. करामाती बंदर | ४. राहुल की कल्पना<br>६. सागर और मेघ<br>३. अमर शहीद अल्लूरि सीतारामराजु |
| ఆంగ్లము (తృతీయ భాష) | ***Reading***: Plant a Tree<br>***Poem:*** I If a Tree Could Talk<br>***Extensive Reading:*** Children, Speak Up! | ***Reading***: Alone at Sea & Across the Atlantic<br>***Poem:*** I Swiss Family Robinson<br>***Extensive Reading:*** Paper Boats | ***Prose:*** Unit-4 Parrots<br>***Poem:*** —<br>***Non-Detail:*** 4. Ekalavya<br>***Work Book:*** Unit – IV | ***Prose:*** Unit-4 My dog Marcus<br>***Poem:*** —<br>***Non-Detail:*** 4. The Land without Old men<br>***Work Book:*** Unit – IV | ***Prose:*** Unit-4 The Curse of Tutenkhamen<br>***Poem:*** —<br>***Non-Detail:*** 3. Bassanio Sails for Belmont<br>***Work Book:*** Unit – VI |
| గణితం | 5. రేఖలు మరియు కోణముల కొలతలు (20)<br>6. పూర్ణ సంఖ్యలు (13)<br>7. భిన్నాలు - దశాంశ భిన్నాలు (21) | 5. త్రిభుజము ధర్మాలు (14)<br>6. నిష్పత్తి - ఉపయోగాలు (10) | ప్రాథమిక సంఖ్యావాదం, ఘాతాంకాలు | ఘాతాంకాలు, బీజీయ సమాసాలు, మాత్రికలు | బహుపదులు, మాత్రికలు |
| భౌతిక, రసాయన శాస్త్రం | 6. ఆవాసం (12)<br>7. పదార్థాలను వేరు చేయడం (12) | 6. వాతావరణం - శీతోష్ణస్థితి (10)<br>7. విద్యుత్ ప్రవాహం - ఫలితాలు (12) | గురుత్వకేంద్రం, స్థిరత్వం, రసాయన సంయోగ నియమాలు | సరళ యంత్రాలు, భ్రామకాలు | ప్రవాహ విద్యుత్ |
| జీవశాస్త్రం | | | 2. సూక్ష్మజీవుల ప్రపంచం (2.5) | 2. జీవన విధానాలు (2.9) విసర్జన | నియంత్రణ - సమన్వయం (2.3) |
| సాంఘీక శాస్త్రం | 8. వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం (మొదటి మరియు రెండవ భాగాలు) (10)<br>9. తెగల సామూహిక నిర్ణయాధికారం (6)<br>10. మొదటి సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం (6) | 9. చేతి వృత్తులు - చేనేత వస్త్రాలు (7)<br>10. పారిశ్రామిక విప్లవం (7)<br>11. ఫ్యాక్టరీలో ఉత్పత్తి - కాగితపు పరిశ్రమ (7) | ***21 పీరియడ్లు***<br>**భూగోళశాస్త్రం:** ఆంధ్రప్రదేశ్ భౌగోళిక శాస్త్రం (1-4)<br>**చరిత్ర:** 1858-1947 సం॥ల మధ్య భారతదేశం (1-3)<br>**పౌరశాస్త్రం:** లౌకికత్వం-భారతదేశం (1-2)<br>**అర్థశాస్త్రం:** మారకము (1-3) | ***21 పీరియడ్లు***<br>**చరిత్ర:** యూనిట్ - III 6 నుండి 11 పాఠ్యాంశాలు<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - III 3వ పాఠం<br>**అర్థశాస్త్రం:** యూనిట్ - III 3వ పాఠం | **భూగోళశాస్త్రం:** యూనిట్ - I 8,9 పాఠాలు<br>**చరిత్ర:** యూనిట్ - IV<br>**అర్థశాస్త్రం:** యూనిట్ - II |
| కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య |
| నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |
| కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య |


## సెప్టెంబర్ - తరగతి వారీగా, విషయవారీగా $FA_2$లో, విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం





6వ తరగతి





7వ తరగతి




8వ తరగతి




9వ తరగతి




10వ తరగతి

- ఉపాధ్యాయులందరూ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరై సంగ్రహణాత్మక మూల్యాంకన ప్రశ్నాపత్రాలపై చర్చించాలి. ఈ చర్చ ఆధారంగా నమూనా ప్రశ్నా పత్రాన్ని తయారుచేసుకోవాలి.
- బాలల సంఘాల పనితీరును సమీక్షించాలి, భాద్యతలను పంచాలి.
- చివరి శనివారం రోజున ఉపాధ్యాయులతో, ప్రధానోపాధ్యాయులు సమీక్షా సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిని విశ్లేషించాలి తదుపరి మాసానికి ప్రగతి లక్ష్యాలను నిర్ధారించాలి.
- జిల్లాస్థాయి సెమినార్‌లో ఎంపికైన వారిని రాష్ట్రస్థాయిలో నిర్వహించబడే ఇయర్ ఆఫ్ మాథమేటిక్స్ సైన్సు సెమినార్‌కు పంపించాలి.
- వారానికి రెండుసార్లు పిల్లలందరిచే మాస్ డ్రిల్ నిర్వహించాలి.

**కుసుమం గాలికి పరిమళం అందిస్తున్నట్లే ప్రతి వ్యక్తిని విద్య సదా ప్రభావితం చేస్తుంది**

# INSPIRE
## *(Innovation in Science Pursuit for Inspired Research)*

- INSPIRE కార్యక్రమం విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారు విజ్ఞానశాస్త్రాన్ని అధ్యయనం చేయడం, పరిశోధనా దృక్పథంతో విజ్ఞానశాస్త్ర కార్యక్రమాలవైపు ఆకర్షితులను చేసే దృక్పథంతో నిర్వహిస్తున్న కార్యక్రమం.
- ఈ కార్యక్రమాన్ని 13-08-2008 నాడు గౌరవ ప్రధానమంత్రిగారు ప్రారంభించారు. ఇది 2009-10 సంవత్సరం నుండి అమలు జరుగుతున్నది.
- INSPIRE పథకంలో ప్రధానంగా 3 భాగాలు ఉన్నాయి. వాటిలో మొదటిది INSPIRE అవార్డులను అందించడం.
- దీన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో కేంద్రప్రభుత్వం ద్వారా అమలు జరుపుతున్నారు.
- 2012 మార్చి 31 వరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కలిపి 6.12 లక్షల INSPIRE అవార్డులను మంజూరు చేశారు.
- రెండవది ఉన్నత విద్యలో B.Sc., M.Sc స్థాయిల్లో పిల్లలు విద్యను కొనసాగించడానికి 80,000 చొప్పున ఉపకార వేతనం మంజూరు చేయడం. (Scholarship for Higher Education - SHE).
- మూడవది పరిశోధనా రంగాన్ని ఎంచుకుని యువ పరిశోధకులకు హామీతో కూడిన అవకాశాలను తప్పనిసరిగా కల్పించడం (Assured Opportunity for research Careers - AORC).
- INSPIRE అవార్డు గ్రహీతలు తప్పనిసరిగా జిల్లాస్థాయి ప్రదర్శన మరియు ప్రాజెక్టు పనుల పోటీలలో పాల్గొనాలి. ఇలా పాల్గొన్న వారి నుండి 5 నుంచి 10 శాతం అంశాలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తారు.
- రాష్ట్రస్థాయి పోటీలలో 5% అంశాలను ఎంపికచేసి జాతీయ స్థాయి పోటీలకు పంపుతారు.
- ఇందుకు అయ్యే ఖర్చును విజ్ఞానశాస్త్ర, సాంకేతిక విభాగం (Department of Science and Technology) వారు భరిస్తారు.
- ఇందుకోసం 6 నుండి 10 తరగతులున్న అన్ని రకాల పాఠశాలల (ప్రభుత్వ గుర్తింపు పొందినవి) నుండి ప్రధానోపాధ్యాయుడు ప్రతిభగల్గిన, విజ్ఞాన శాస్త్రంలో ఆసక్తి, సామర్థ్యం కల్గిన పిల్లలను ఎంపికచేయాలి. ఇలా ఎంపికచేసిన పిల్లల వివరాలను జిల్లా విద్యాధికారికి అందజేయాలి.
- జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి వచ్చిన పిల్లల వివరాలను జిల్లా విద్యాధికారి క్రోడీకరించి, రాష్ట్ర విద్యాశాఖ ద్వారా కేంద్రప్రభుత్వంలోని విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విభాగానికి పంపిస్తారు.
- మన రాష్ట్రం నుండి ఇందుకోసం ప్రతిసంవత్సరం పిల్లల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించాల్సి ఉన్నందున పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిల్లల వివరాలను పాఠశాల ప్రారంభంకాగానే జిల్లా విద్యాధికారికి అందజేయాల్సి ఉంటుంది.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

# అక్టోబర్ - 2012

## ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 20-10-2012 రోజు మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించాలి.
- 05-10-2012 నుండి 12-10-2012 వరకు 6, 7, 8 తరగతులకు మొదటి సంగ్రహణత్మక మూల్యాంకనం (SA$_1$) నిర్వహించాలి.
- అలాగే 9, 10 తరగతులకు పై తేదీలలో త్రైమాసిక పరీక్షలు నిర్వహించాలి.
- 6, 7, 8 తరగతుల ఫలితాలను CCE రిజిష్టరులో, 9, 10 తరగతుల ఫలితాలను మార్కుల రిజిస్టరులో నమోదు చేయాలి.
- 15-10-2012 నుండి 26-10-2012 వరకు దసరా సెలవులు.




## పనిదినాలు : 13 రోజులు


## అక్టోబర్ - 2012 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 8. మేముసైతం (9)<br>9. సోమనాద్రి (ఉపవాచకం) (3) | 10. ఏడు చేతుల రాకాసి చెట్టు (ఉపవాచకం) (3) | పద్య భాగం : 5. ద్రౌపది నివేదన<br>గద్య భాగం : 5. లేఖ<br>ఉపవాచకం : 2. ఉక్కుమనిషి - సర్దార్ వల్లభాయి పటేల్ | పద్య భాగం : 5. ఆంధ్రనాయక శతకం<br>గద్య భాగం : 5. తుమ్మచెట్టు, 6. ఆధునిక భాష<br>ఉపవాచకం : 3. మేధావులలో మేటి - మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ | పద్య భాగం : 6. ఓరుగల్లు (గేయకవిత)<br>గద్య భాగం : 6. రంగస్థలంపై సమయస్ఫూర్తి (హాస్యరస ప్రధాన వ్యాసం) (35-44వ పేజీ వరకు) |
| హిందీ (ద్వితీయ భాష) | ८. पुनरावृ ति (०६) | ८. हमारे त्योहार (०८) | ८. शंख और सीप<br>-<br>- | ९. भारत की पर्वत की मालाएँ<br>१०. भारत माता का मंदिर (कविता)<br>- | ८. दीवाली, ९. कर्तव्य<br>-<br>४. नेताजी की महानता |
| ఆంగ్లము (తృతీయ భాష) | ***Reading***: The Old Man's Advice<br>***Poem:*** A Non-sense Rhyme<br>***Extensive Reading:*** The King and the Beggar | ***Reading***: Tenali Paints a Horse<br>***Poem:*** I Dear Mum<br>***Extensive Reading:*** The Emperor's New Clothes | ***Prose:*** Unit-5 Carried away by an Eagle<br>***Poem:*** Growing Up<br>***Non-Detail:*** 5. David and Goliath<br>***Work Book:*** Unit – V | ***Prose:*** Unit-5 The poorest of the Poor<br>***Poem:*** The Old Field<br>***Non-Detail:*** 5. The Cherry Tree<br>***Work Book:*** Unit – V | ***Prose:*** Unit-7 Dancing On<br>***Poem:*** A story that can be true<br>***Non-Detail:*** 4. All that glitters is not gold<br>***Work Book:*** Unit – VIII |
| గణితం | 7. భిన్నాలు - దశాంశ భిన్నాలు (12) | 6. నిష్పత్తి - ఉపయోగాలు (12) | బహుపదులు | బీజీయ సమాసాల వర్గమూలం | వైశ్లేషిక రేఖాగణితం |
| భౌతిక, రసాయన శాస్త్రం | 8. దారాల నుంచి దుస్తుల దాకా (11) | 8. గాలి పవనాలు - తుఫాను (12) | ప్రవాహ పీడనం, నీరు దాని సంఘటిత మూలకాలు | ప్రవాహ పీడనం, శక్తి మార్పులు | ఆధునిక భౌతిక శాస్త్రం, ద్రావణాలు |
| జీవశాస్త్రం | | | 2. సూక్ష్మజీవుల ప్రపంచం (2.6),<br>3. ఉపయోగకరమైన మొక్కలు, జంతువులు (3.1.1-3.12) | 3. సహజ వనరులు (3.1-3.2)<br>4. శక్తిమయ ప్రపంచము (4.1-4.7) | ప్రత్యుత్పత్తి (3.1-3.4)<br>HIV-AIDS (4.1-4.7) |
| సాంఘీక శాస్త్రం | 11. మొదటి సామ్రాజ్యాలు (6)<br>12. ప్రజాస్వామ్య ప్రభుత్వం (6) | 12. రవాణా వ్యవస్థ - ప్రాధాన్యత (6) | ***9 పీరియడ్లు***<br>**భూగోళశాస్త్రం:** ఆంధ్రప్రదేశ్ భౌగోళిక శాస్త్రం (5-6)<br>**చరిత్ర:** ఆర్థిక, సామాజిక రంగాలలో మార్పులు (1-4)<br>**పౌరశాస్త్రం:** ____<br>**అర్థశాస్త్రం:** ____ | ***9 పీరియడ్లు***<br>**భూగోళశాస్త్రం:** యూనిట్-VI 1వ పాఠం | **భూగోళశాస్త్రం:** యూనిట్ - I - 10, 11 పాఠాలు<br>**చరిత్ర:** యూనిట్ - V<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - IV<br>1.1 నుండి 1.6 వరకు,<br>2.1 మరియు 2.2 |
| కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య |
| నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |
| కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య |


## అక్టోబర్ - తరగతి వారీగా, విషయవారీగా SA$_1$లో, విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం





6వ తరగతి





7వ తరగతి




8వ తరగతి




9వ తరగతి




10వ తరగతి

- చివరి శనివారం నాడు ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహణ. మొదటి సంగ్రహణాత్మక ఫలితాలపై సమీక్ష, ఏఏ అంశాలలో పిల్లలు వెనుక బడ్డారో గుర్తించడం. అభివ్యక్తపరచడంకోసం చర్యలు చేపట్టాలి.
- 30-10-12 రోజులు తల్లిదండ్రుల సమావేశం (SMC) నిర్వహించి ఫలితాలను తెలియజేయాలి.
- 24-10-12 రోజున ఐక్యరాజ్యసమితి దినోత్సవం - నిర్వహణ.
- పిల్లలందరు తమ అభ్యసన అనుభవాలు, ప్రతిస్పందనలతో డైరీ రాసేలా చూడాలి.
- అసైన్‌మెంట్‌లో భాగంగా పిల్లలకు ప్రాజెక్టు పని ఇవ్వాలి.

**జ్ఞానం మేధావిని వినయవంతుణ్ణి చేస్తే సామాన్యుణ్ణి ఆశ్చర్య పరుస్తుంది**

# విద్యా ప్రమాణాలు (Academic Standards)

## విషయవారీ విద్యార్థిలో సాధించాల్సిన సామర్థ్యాలు

**తెలుగు :**

1. వినడం, ఆలోచించి మాట్లాడడం
2. చదవడం, అర్థంచేసుకుని వ్యక్తీకరించడం
3. స్వీయరచన
4. పదజాలాభివృద్ధి
5. సృజనాత్మక వ్యక్తీకరణ
6. భాషను గురించి తెలుసుకోవడం
7. ప్రశంస

**గణితం :**

1. సమస్య సాధన (Problem Solving)
2. కారణాలు చెప్పడం - నిరూపణ (Reasoning & Proof)
3. వ్యక్తీకరణ (Communication)
4. సంధానాలు (Connections)
5. ప్రాతినిధ్యం (Reprasentations)

**పని - విద్య :**

1. నమూనాలు వస్తువుల తయారీ
2. పనిముట్లు సామగ్రి వినియోగం
3. వ్యక్తుల సేవల వినియోగం
4. ఉత్సవాలలో పాల్గొనడం

**విజ్ఞానశాస్త్రం :**

1. విషయావగాహన పొందడం
2. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం
3. ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు చేయడం
4. సమాచార సేకరణ నైపుణ్యాలు
5. బొమ్మలు, నమూనాల ద్వారా భావ ప్రసారం
6. సౌందర్యాత్మక స్పృహ - వైఖరులు ప్రశంస
7. జీవ వైవిధ్యం - నిత్య జీవిత వినియోగం

**సాంఘికశాస్త్రం :**

1. విషయావగాహన పొందడం
2. ఏ విషయాన్నైనా చదివి, అర్థం చేసుకోవడం, వ్యాఖ్యానించడం
3. సమాచార సేకరణ నైపుణ్యాలు
4. సామాజిక సమకాలీన అంశాలపై ప్రతిస్పందన
5. పటనైపుణ్యాలు
6. సునిశితత్వం - ప్రశంస

**హిందీ :**

1. సున్‌నా - బోల్‌నా
2. అర్థ్‌గ్రహణ్ కె సాత్ పఢ్‌నా
3. లేఖన్
4. శబ్దావళి
5. సృజనాత్మక్ అభివ్యక్తి
6. భాషాకే భారేమే మాలూమ్ కర్‌నా

**ఇంగ్లీష్ :**

1. Listening and Responding
2. Reading Comprehension
3. Conventions of Writing
4. Vocabulary
5. Awareness on Grammar
6. Creative expressions - oral & written (Discourses)

**కళావిద్య :**

1. రంగులు వేయడం, చిత్రాలు గీయడం, అలంకరణ
2. నమూనాలు, బొమ్మల తయారీ
3. ఒరిగామి, టాన్‌గ్రామ్
4. కుట్లు, అల్లికలు

**ఆటలు వ్యాయామవిద్య :**

1. ఆసక్తిగా పాల్గొనడం
2. నియమ నిబంధనలు పాటించడం
3. క్రీడాస్ఫూర్తి, ప్రశంస
4. ప్రత్యేక నైపుణ్యాలు

**ఆరోగ్య విద్య :**

1. శారీరక వికాసం
2. వ్యక్తిగత పరిశుభ్రత
3. పరిసరాల పరిశుభ్రత
4. ఆరోగ్య, ఆహారపు అలవాట్లు

**కంప్యూటర్ విద్య :**

1. కంప్యూటర్ ఆధారంగా నేర్చుకోవడం
2. కంప్యూటర్‌ను వినియోగించడం
3. ఇంటర్నెట్ వినియోగం
4. పవర్ పాయింట్ వినియోగం

**నైతిక విద్య :**

1. విచక్షణా పరిజ్ఞానం
2. సోదరభావం
3. సహనం, దయ
4. వ్యక్తి విలువలు హక్కుల పరిరక్షణ

**సంగీతం - నృత్యం :**

1. పాటలు పాడడం
2. స్థానిక కళారూపాల్లో ప్రదర్శించడం
3. నాటకీకరణ, పాత్రపోషణ, మైమ్
4. వాద్యపరికరాల వినియోగం

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## నవంబర్ - 2012

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 01-11-2012 - రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహణ.
- రెండవ వారంలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాల నిర్వహణ.
- 11-11-2012 రోజున మౌలాన అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించాలి. ఈ సందర్భంగా పిల్లలకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, గ్రామంలో ర్యాలీలు మొదలగునవి నిర్వహించడం ద్వారా అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను గుర్తించేలా చేయాలి.
- 14-11-2012 - బాలల దినోత్సవ వేడుకల నిర్వహణ. ఈ సందర్భంగా పిల్లలకు ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలి.
- 19-11-2012 - జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహణ.
- చివరి శనివారం రోజునాడు ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహణ పిల్లల ప్రగతిపై సమీక్ష. తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్ణయించడం. ప్రణాళిక చేసుకోవడం.



**పనిదినాలు : 17 రోజులు**

### నవంబర్ - 2012 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 10. ఓ కూనలమ్మ (9)<br>11. మన భాషలు (8) | 11. ? (9)<br>12. తెలుగు వెలుగులు (8) | పద్య భాగం : 6. కాంక్ష (6)<br>గద్య భాగం : 6. సురవరం ప్రతాపరెడ్డి (6)<br>ఉపవాచకం : 3. డెల్టా శిల్పి - సర్ ఆర్థర్ కాటన్ (3) | పద్య భాగం :6. గిజిగాడు, 7. పిలుపు (10)<br>గద్య భాగం :7. నాయకత్వం (5)<br>ఉపవాచకం :4. మహిళలో మణిపూస-కనుపర్తి వరలక్ష్మమ్మ (2) | పద్య భాగం : 7. గీతాంజలి (అనువాద కవిత), (5)<br>8. తామసి (ఆధునిక పద్యకవిత) (5)<br>గద్య భాగం : 7. నా విషయం (ఆత్మకథ) (45-65వ పేజీ వరకు) (2) |
| హిందీ (ద్వితీయ భాష) | ९. बाल दिवस (०९)<br>१०. चुक्की और जब्बार (०९) | ९. बादल (०८)<br>१०. चारमीनार (०८) | ११. घरेलू-उद्योग, १२. पत्र-लेखन<br>१३. हैदराबाद महानगर<br>- | १०. महारानी लक्ष्मीबाई, ११. असली मोती (कविता)<br>-<br>५. सुखी होने का उपाय | ५. टुकरा दो या प्यार करो<br>८. मेरा छात्र जीवन, ९. भारतीय संस्कृति<br>५. वृक्ष की आत्मकथा, ६. मुहम्मद कुली कुतुबशाही |
| ఆంగ్లము (తృతీయ భాష) | ***Reading***: Rip Van Winkle<br>***Poem:*** My Shadow<br>***Extensive Reading:*** Gulliver;s Travels | ***Reading***: A Trip to Andaman<br>***Poem:*** My Trip to the Moon<br>***Extensive Reading:*** Sindbad, the Sailor | ***Prose:*** Unit-6 What Clothes Say<br>Unit-7 The Test<br>***Poem:*** —<br>***Non-Detail:*** 6. The little match girl<br>***Work Book:*** Unit – VI & VII | ***Prose:*** Unit-6 The Course of True Love<br>***Poem:*** —<br>***Non-Detail:*** 6. After 20 years<br>***Work Book:*** Unit – VI | ***Prose:*** Unit-8 Christmas Meeting,<br>Unit-9 Dog is man's best Friend<br>***Poem:*** Because I could not stop for death<br>***Non-Detail:*** 5. Bassanio wins his lady<br>6. Daniel came to judgement<br>***Work Book:*** Unit –VIII& IX |
| గణితం | 7. భిన్నాలు - దశాంశ భిన్నాలు (7)<br>8. దత్తాంశ నిర్వహణ (13)<br>9. బీజగణిత పరిచయం (4) | 6. నిష్పత్తి - ఉపయోగాలు (4)<br>7. దత్తాంశ నిర్వహణ (19) | కారణాంక విభజన, రేఖీయ సమీకరణాలు | సమితులు - సంబంధాలు, రేఖీయ సమీకరణాలు - అసమీకరణాలు | వాస్తవ సంఖ్యలు, గణన |
| భౌతిక, రసాయన శాస్త్రం | 9. మొక్కలు - భాగాలు, వాటి విధులు (10)<br>10. మనచుట్టూ జరిగే మార్పులు (11) | 9. కాంతి పరావర్తనం (12)<br>10. మొక్కలలో పోషణ (10) | ఉష్ణం, తరంగాలు, సల్ఫర్ - దాని సమ్మేళనాలు | ఉష్ణం, రసాయన సమీకరణాలు, గణనాలు | ఆధునిక భౌతిక శాస్త్రం, ఆమ్లాలు-క్షారాలు, లవణాలు కర్బన్ సమ్మేళనాలు, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు |
| జీవశాస్త్రం | | | 3. ఉపయోగకరమైన మొక్కలు, జంతువులు (3.2-3.4) | 5. జీవరాసులు - ఆవాసము జీవావరణ తులస్థితి (5.1-5.3) | పోషణ |
| సాంఘీక శాస్త్రం | 13. గ్రామ పంచాయతీ (8)<br>14. పట్టణ ప్రాంతంలో స్థానిక స్వపరిపాలన (7)<br>15. మన సమాజంలో వైవిధ్యం (7) | 13. కొత్త రాజ్యాలు, ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణ (క్రీ.శ 400-1200) (7)<br>14. యోధుల యుగం - కాకతీయులు (6)<br>15. విజయనగర రాజులు (5) | **20 పీరియడ్లు**<br>**భూగోళశాస్త్రం:** ఎ.పి. భౌగోళిక శాస్త్రం (7,8)<br>**చరిత్ర:** ఆర్థిక సామాజిక రంగాలలో మార్పులు (5-7)<br>**పౌరశాస్త్రం:** లౌకికతత్వం-భారతదేశం (3)<br>**అర్థశాస్త్రం:** ___ | **20 పీరియడ్లు**<br>**భూగోళశాస్త్రం:** యూనిట్-VI 2,3 పాఠ్యాంశాలు<br>**చరిత్ర:** యూనిట్ - IV<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - III - 1వ పాఠం<br>**అర్థశాస్త్రం:** యూనిట్ - IV | **భూగోళశాస్త్రం:** యూనిట్ - I 12,13 పాఠ్యాంశాలు<br>**చరిత్ర:** యూనిట్ - VI<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - II<br>3,4,5,6 పాఠాలు, యూనిట్-III<br>**అర్థశాస్త్రం:** యూనిట్ - IV |
| కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య |
| నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |
| కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య |



- నవంబర్ మాసంలో పూర్తయిన పాఠాల ఆధారంగా ప్రమానాల వారీగా పిల్లల ప్రగతిని డైరీలో నమోదు చేయాలి..
- జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల పాల్గొనుటకు ప్రదర్శనాంశాల తయారీ (Exhibits).
- నవంబర్ చివరి వారంలో జిల్లాస్థాయిలో నిర్వహించే సైన్సు ఎగ్జిబిషన్‌కు ప్రదర్శనలు పంపడం.
- మొదటి వారంలో 6, 7, 8 తరగతులకు అక్టోబర్ మాసం వరకు ఫార్మాటివ్, సమ్మేటివ్ మూల్యాంకన ఫలితాలను ప్రగతి పత్రాలలో నమోదు చేసి తల్లిదండ్రులకు పంపాలి.
- అలాగే 9, 10 తరగతులకు కూడా త్రైమాసిక ఫలితాలను ప్రగతి పత్రాలలో నమోదు చేసి పిల్లల తల్లిదండ్రులకు పంపాలి.
- 9, 10 తరగతులకు నవంబర్ చివరి వారంలో మూడవ యూనిట్ పరీక్ష నిర్వహించాలి.
- 9, 10 తరగతులకు మూడవ యూనిట్ పరీక్షలకు చెందిన జవాబు పత్రాలను పరిశీలించి ఫలితాలను రికార్డులలో నమోదు చేయాలి.
- వారానికి రెండు రోజులు పిల్లలందరిచే మాస్ డ్రిల్‌ను న్విహించాలి.
- అసైన్‌మెంట్‌లో భాగంగా పిల్లలకు ప్రాజెక్టు పని ఇవ్వాలి.
- ఉపాధ్యాయులందరూ స్కూల్‌కాంప్లెక్స్ సమావేశానికి హాజరయ్యేలా చూడాలి.

**జ్ఞానితో ఒకసారి సంభాషణ నెలరోజులు పుస్తకాలు చదవడంతో సమానం**

# విద్యాహక్కు చట్టం - 2009, నిరంతర సమగ్ర మూల్యాంకనం

- విద్య యొక్క ప్రధాన లక్ష్యం పిల్లలను సమాజానికి ఉపయోగపడే బాధ్యత కల్గిన మానవతా విలువలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడమే.

- విద్యా హక్కు చట్టం అధ్యాయం 5, సెక్షన్-29 సబ్‌సెక్షన్-2 ప్రకారం పిల్లల ప్రగతిని నిరంతరంగా, సమగ్రంగా మూల్యాంకనం చేయాలి సమగ్రంగా అంటే పిల్లల శారీరక, మానసిక, సాంఘిక, సాంస్కృతిక, ఉద్వేగ అంశాలన్నింటినీ మదింపు చేయాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం మూల్యాంకనా విధానాలను నిర్ధారించేటప్పుడు ఏ ఏ అంశాలు పరిగణనలోకి తీసుకోవాలో కూడా స్పష్టంగా సూచించింది. అవి

- రాజ్యాంగంలో పొందుపరచిన విలువలు పిల్లలు ఎంతవరకు పొందారో మూల్యాంకనం చేయడం.

- పిల్లల శారీరక, మానసిక, ఉద్వేగ అంశాలన్నింటినీ అనగా సర్వతోముఖ వికాసాన్ని మందింపు చేయడం.

- పిల్లలు సాధించిన జ్ఞానం, సామర్థ్యాలు, నైపుణ్యాలు, వైఖరులను మదింపు చేయడం.

- బాలల పూర్తి సామర్థ్యం మేరకు శారీరక, మానసిక శక్తులు అభివృద్ధి చెందాయో లేదో మదింపు చేయడం.

- భయరహిత వాతావరణంలో భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తంచేయడాన్ని మదింపు చేయడం.

- పిల్లలు జ్ఞానాన్ని అర్థం చేసుకొనే విధానాన్ని దానిని వివిధ సందర్భాలలో అన్వయించుకొనగలిగే సామర్థ్యాన్ని మదింపు చేయడం.

- విద్యాహక్కు చట్టం సూచించిన విధంగా మదింపు చేయడమంటే పిల్లల సామర్థ్యాల సాధనతోపాటు, బోధనాభ్యసన ప్రక్రియలను ఉపాధ్యాయుల పనితీరును కూడా పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. అంటే మూల్యాంకనం ఉపాధ్యాయుని పనితీరుతో ముడిపడిన అంశంగా గుర్తించాలి.

- బోధనాభ్యసన ప్రక్రియలు శిశుకేంద్రీకృతంగా ఉందా? లేదా? అనేది మూల్యాంకనం నిర్ధారించాలి. అంటే దీనిలో జ్ఞానాన్ని కాకుండా దాన్ని అన్వయించుకునే విధానాన్ని మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. అన్వయం అనేది నేర్చుకొన్న జ్ఞానాన్ని నిత్యజీవితంలో ఉపయోగించడం, తదుపరి అంశాలు నేర్చుకోవడానికి ఉపయోగించుకోవడం.

- ఇందుకోసం ప్రస్తుతం ఉన్న ప్రశ్నల స్వభావం మారాల్సి ఉంటుంది. దానితోపాటు మూల్యాంకనం నిరంతరంగాను, సమగ్రంగాను నిర్వహించాలి కాబట్టి ప్రత్యేకంగా ఎనిమిదో తరగతి వరకు బోర్డు పరీక్షల అవసరం లేదని కూడా గ్రహించాలి.

- మూల్యాంకనం సమగ్రంగా సమర్థవంతంగా నిర్వహించాలి అంటే నిర్ధారిత సమయంలోపు పాఠ్యాంశాలన్నీ పూర్తిచేయడం కూడా ఉపాధ్యాయుల బాధ్యతగా విద్యాహక్కు చట్టం ప్రతిపాదించింది. నిరంతర సమగ్ర మూల్యాంకనం ఆధారంగా ప్రతి విద్యార్థి నేర్చుకొనే సామర్థ్యాన్ని అంచనావేసి దాని ఆధారంగానే అదనపు బోధనను కూడా చేపట్టాల్సి ఉంటుంది. పిల్లల ప్రగతితోపాటు వారు నేర్చుకొనే విధానాన్ని కూడా మదింపుచేసి తల్లిదండ్రులు, సంరక్షకుల సమావేశాలలో ప్రదర్శించాలని కూడా సూచించింది.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## డిసెంబర్ - 2012

### ఈ మాసంలో చేయవలసిన కార్యక్రమాలు:

- 03-12-12 కాలుష్య వ్యతిరేక దినోత్సవం నిర్వహణ.
- వ్యవసాయ సంబంధ ప్రదర్శన. గ్రామంలో పండే పంటల గురించి సేకరించుట. ఆహారపుగొలుసు పిరమిడ్‌లను ప్రదర్శించుట. సేకరించిన వివరాలతో ప్రదర్శనలో పాల్గొనండి.
- డిసెంబర్ 3వ వారంలో ఉపాధ్యాయులతో ప్రధానోపాధ్యాయులు సమీక్ష సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిపై లక్ష్యాలను నిర్దేశించాలి.
- నవంబర్, డిసెంబర్ మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధాంగా మూడవ నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_3$) లో భాగంగా పిల్లల ప్రగతిని CCE రిజిష్టరులో నమోదుచేయాలి.




### పనిదినాలు : 24/17 రోజులు


### డిసెంబర్ - 2012 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 12. కళ్ళుండీ చూడలేక (8)<br>13. కుసుమోపదేశం (10)<br>14. ఎలుకమ్మ పెళ్ళి (ఉపవాచకం) (3) | 13. బాల్య క్రీడలు (10)<br>14. గుశ్వం (ఉపవాచకం) (3) | పద్య భాగం : 7. కన్యక<br>గద్య భాగం : 7. చీమతల్లి విశ్వాసం<br>ఉపవాచకం : 3. డెల్టా శిల్పి - సర్ ఆర్డర్ కాటన్ | పద్య భాగం : 8. సరదాపాట<br>గద్య భాగం : 8. ప్రపంచశాంతి సమితి సమావేశం<br>ఉపవాచకం : 5. వైద్యరంగంలో ధృవతార- డా॥ ఎల్లాప్రగడ సుబ్బారావు | పద్య భాగం : 9. స్ట్రీట్ చిల్డ్రన్ (వచన కవిత)<br>గద్య భాగం : 8. ఊతపదాలు - వ్యర్థ పదాలు, 9. అంబేద్కర్ వ్యక్తిత్వం (66-80వ పేజీ వరకు) |
| హిందీ (ద్వితీయ భాష) | ११. खुशियों की दुनिया (०९)<br>१२. उद्यान (१०) | ११. गुसाड़ी (०८)<br>१२. कबीर के दोहे (०८)<br>१३. प्यारी बिटिया (०८) | १५. डॉक्टर अंबेडकर<br>-<br>- | १२. अशोक का शस्त्र त्याग<br>१३. पत्र लेखन<br>६. एक था कौआ | ६. सुख-दुःख, ७. भीष्म-संदेश<br>१०. पत्र लेखन, ११. ताई<br>७. हमारे त्यौहार, ८. बीरबल की चतुराई |
| ఆంగ్లము (తృతీయ భాష) | ***Reading***: P.T. Usha, the Golden Girls<br>***Poem:*** Indian Cricket Team<br>***Extensive Reading:*** Ranji's Wonderful Bat | ***Reading***: A Hero<br>***Poem:*** My Nasty Adventure<br>***Extensive Reading:*** Learn How to Climb Trees | ***Prose:*** Unit VII<br>***Poem:*** Upside down<br>***Non-Detail:*** 7. In South Africa<br>***Work Book:*** — | ***Prose:*** Unit VII – The School for Sympathy<br>***Poem:*** The World from a Railway Carriage<br>***Non-Detail:*** 7. Many Moons<br>***Work Book:*** Unit – VII | ***Prose:*** Unit X Death before prayers<br>***Poem:*** Where the mind is without fear<br>***Non-Detail:***<br>7. Bassanio Parts with his Ring<br>8. The dark days are at an end<br>***Work Book:*** Unit –X. |
| గణితం | 9. బీజగణిత పరిచయం (16)<br>10. చుట్టుకొలతలు మరియు వైశాల్యాలు (5) | 7. దత్తాంశ నిర్వహణ (1)<br>8. త్రిభుజాల సర్వసమానత్వం (13)<br>9. త్రిభుజాల నిర్మాణాలు (7) | రేఖీయ సమీకరణాలు - అసమీకరణాలు, రేఖా గణిత పరిచయం | రేఖీయ సమీకరణాలు - అసమీకరణాలు | ఏకాఘాత ప్రణాళిక, త్రికోణమితి |
| భౌతిక, రసాయన శాస్త్రం | 11. నీరు మనకు ప్రాణాధారం (11)<br>12. సాధారణ విద్యుత్ వలయాలు (12) | 11. జీవులలో శ్వాసక్రియ (11)<br>12. మొక్కలలో ప్రత్యుత్పత్తి (11) | ధ్వని, కాంతి, నైట్రోజన్ దాని సమ్మేళనాలు | తరంగ చలనం, ధ్వని, అయస్కాంతత్వం రసాయన చర్యల వేగాలు, రసాయన సమతాస్థితి | ఎలక్ట్రానిక్స్, నూనెలు-కొవ్వులు, రసాయనశాస్త్రం-పరిశ్రమలు |
| జీవశాస్త్రం | | | మానవ శరీరం ఆరోగ్యం (4.1) | 5. జీవరాసులు - ఆవాసము<br>జీవావరణ తులస్థితి (5.4) కాలుష్యము | పోషణ |
| సాంఘిక శాస్త్రం | 16. స్త్రీ, పురుష సమానత్వ దిశగా పయనం (8)<br>17. ప్రాచీన కాలంలో మతం - సమాజం (8) | 16. మొగల్ సామ్రాజ్యం (5)<br>17. భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్య స్థాపన (8) | **13 పీరియడ్లు**<br>**భూగోళశాస్త్రం:** ఎ.పి. భౌగోళిక శాస్త్రం (9,10)<br>**చరిత్ర:** ___<br>**పౌరశాస్త్రం:** ___<br>**అర్థశాస్త్రం:** ___ | **13 పీరియడ్లు**<br>**భూగోళశాస్త్రం:** యూనిట్-VI 4 పాఠం<br>**చరిత్ర:** యూనిట్ - V | **భూగోళశాస్త్రం:** యూనిట్ - I 14వ పాఠం<br>**చరిత్ర:** యూనిట్ - VII<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - V |
| కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య |
| నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |
| కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య |


### డిసెంబర్ - తరగతి వారీగా, విషయవారీగా $FA_3$లో, విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం





6వ తరగతి





7వ తరగతి




8వ తరగతి




9వ తరగతి




10వ తరగతి

- 23-12-12 రోజు తల్లిదండ్రులు, SMC సమావేశం నిర్వహించండి. $FA_3$ ప్రగతిని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడం.
- 24-12-12 నుండి 02-01-13 వరకు మిషనరీ పాఠశాలలకు సెలవులు.
- 9, 10 తరగతులకు 17-12-2012 నుండి 22-12-2012 వరకు అర్ధసంవత్సర పరీక్షలు నిర్వహించాలి.

**ప్రతి అలవెనుక సముద్రమంతా ఆధారంగా ఉంది - ప్రతి బిడ్డ వెనుక విద్యాశాఖ అండగా నిలవాలి**

# జవహర్ బాల ఆరోగ్య రక్ష (JBAR)

ఆరోగ్యమే మహాభాగ్యమని మనందరికీ తెలుసు. ఆరోగ్యవంతమైన పిల్లలతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుంది. ప్రజారోగ్య విభాగంలోని వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పిల్లల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా విద్యాశాఖ చేపట్టిన చక్కని కార్యక్రమం 'జవహర్ బాల ఆరోగ్య రక్ష'. 2010 నవంబర్ 14వ తేదీ బాలల దినోత్సవం రోజున ప్రారంభమైన ఈ కార్యక్రమం రాష్ట్రంలోని లక్షలాదిమంది పిల్లల ఆరోగ్యానికి భరోసా ఇస్తూంది. సర్వశిక్ష అభియాన్ (రాజీవ్ విద్యా మిషన్) వైద్య ఆరోగ్య శాఖతో కలిసి ప్రతిష్టాత్మకంగా అమలుజరుగుతున్న ఈ కార్యక్రమంలోని విశేషాలు గమనిద్దాం.

- ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ G.O. Ms. No. 316 - ఉపాధ్యాయుల సహకారంతో పారామెడికల్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని పిల్లలందరికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం.
- స్క్రీనింగ్ పరీక్షల తరువాత 15 రోజులలోపల మండల స్థాయిలోనూ తరువాత జిల్లా స్థాయిలోనూ రెఫరల్ సమాచారాన్ని కంప్యూటరీకరించడం.
- పాఠశాల స్థాయిలో ప్రతి సంవత్సరం విద్యా పక్షోత్సవాలలో భాగంగా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడం. ఇందుకోసం మండల స్థాయి బృందాలను ఏర్పాటు చేసుకొని 15 రోజుల లోపల పూర్తిచేయడం.
- పరిశీలనా బృందాలను ఏర్పాటుచేసుకొని వైద్యపరీక్షల నిర్వహణను తనిఖీ చేయడం.
- అన్ని స్థాయిలలోని కమిటీలు రెండు నెలలకొకసారి సమీక్షలు జరిపి కార్యక్రమ అమలును పరిశీలించి అమలు జరిగేలా చూడడం.
- NRHM సూచనల మేరకు సమీక్షలు నిర్వహించడం.
- ఏఏ పిల్లలను ఎక్కడికి రెఫర్ చేశామో గుర్తించి మానిటరింగ్ చేస్తూ కార్యక్రమం అమలుజరిగేలా చూడాలి.
- స్వచ్ఛంద సంస్థలు, లైన్స్‌క్లబ్, NGO, కార్పోరేట్ సంస్థల నుండి అవసరమైన సహకారం తీసుకోవడం.
- దంత సంరక్షణ, కంటి సంరక్షణ, చేతులు శుభ్రంచేసుకోవడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వార్తాపత్రికలలో తగిన ప్రచారం లభించేలా చూడడం.
- ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలందరికీ నిర్దేశిత ప్రణాళిక ప్రకారం వ్యాధినిరోధక టీకాలు ఇప్పించడం.
- మదర్సాలు, కె.జి.బి.వి. లు, ఒ.ఎస్.సి. లతో సహా అన్ని విద్యాసంస్థలల్లోని పిల్లలందరికీ డీవార్మింగ్ మాత్రలు అందించడం.
- జూలై 2వ తేదీన 'డివార్మింగ్ - హేండ్‌వాషింగ్ డే'ను నిర్వహించడం.
- అవసరమైన పిల్లలందరికీ ఫోలిక్ యాసిడ్ మాత్రలు / సిరప్‌లు అందించడం.
- మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ఆరోగ్య కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సహాయకులు మొదలైన వారందరినీ పిల్లల ఆరోగ్య కార్యక్రమం, జవహర్ బాల ఆరోగ్య రక్షలో భాగస్వాములను చేయడం.
- పాఠశాలలో ప్రతి గురువారం "స్కూల్ హెల్త్ డే" గాను, ప్రతి మంగళవారం "రిఫరల్ డే" గాను నిర్వహించాలి.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## జనవరి - 2013

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- రెండవ టర్మ్ సెలవులు 08-01-2013 నుండి 17-01-2013 వరకు.
- 26-01-2013 రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి. ఈ సందర్భంగా పిల్లలకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించాలి.



**పనిదినాలు : 18/22 రోజులు** **జనవరి - 2013 సిలబస్**

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 15. మధువనం (10) | 15. సీత ఇష్టాలు (9) | పద్య భాగం : 8. ప్రపంచపదులు<br>గద్య భాగం : 8. నాట్యాచార్య<br>ఉపవాచకం : 4. సరసకవి - తెనాలి రామకృష్ణుడు | పద్య భాగం :9. దమ్మపదం<br>గద్య భాగం :9. కొంగ - ఎండ్రి<br>ఉపవాచకం :5. వైద్యరంగంలో ధృవతార- డా॥ ఎల్లాప్రగడ సుబ్బారావు | Revision and preparation for Public Examination |
| హిందీ (ద్వితీయ భాష) | १३. चूज़ा (१०)<br>१४. हिंद देश के निवासी (१०) | १४. साथी की सहायता (०८)<br>१५. साहसी सुनीता (०८) | १६. आन्ध्र प्रदेश की फ़सलें<br>१७. प्रार्थना-पद (कविता)<br>- | १४. साइकिल की सवारी<br>-<br>७. काबुली | Revision and preparation for Public Examination |
| ఆంగ్లము (తృతీయ భాష) | ***Reading***: Unity is Strength<br>***Poem:*** No Room for Hate<br>***Extensive Reading:*** To Live in Peace and Harmony | ***Reading***: The Wonderful World of Chess<br>***Poem:*** Chess<br>***Extensive Reading:*** Koneru Humpy | ***Prose:*** Unit VII The Mighty Banyan<br>***Poem:*** —<br>***Non-Detail:*** 8. Rani of Jhansi<br>***Work Book:*** Unit –VIII. | ***Prose:*** Unit VII Winter Sleep<br>***Poem:*** —<br>***Non-Detail:*** 8. Shooting a Man Eater<br>***Work Book:*** Unit –VIII. | Revision and preparation for Public Examination |
| గణితం | 10. చుట్టుకొలతలు మరియు వైశాల్యాలు (15)<br>11. నిష్పత్తి మరియు అనుపాతము (6) | 9. త్రిభుజాల నిర్మాణాలు (2)<br>10. బీజీయ సమాసాలు (17)<br>11. ఘాతాంకాలు (2) | సరళ రేఖలు, త్రిభుజాలు మరియు బహుభుజాలు | రేఖాగణితం | Revision and preparation for Public Examination |
| భౌతిక, రసాయన శాస్త్రం | 13. ఎలా కొలవాలో నేర్చుకుందాం (11)<br>14. జంతువులలో చలనాలు (12) | 13. విత్తనాల ప్రయాణం (09)<br>14. నీరు ఉన్నదే కొంచెం-వృధా చేయకండి (10) | అయస్కాంతత్వం | కాంతి | Revision and preparation for Public Examination |
| జీవశాస్త్రం | | | మానవ శరీరం ఆరోగ్యం (4.2-4.3)<br>వ్యవసాయం - పశుసంవర్ధనం (5.1) | వ్యవసాయము - పశు సంవర్ధనం (6.1) | Revision and preparation for Public Examination |
| సాంఘీక శాస్త్రం | 18. దేవుని యందు ప్రేమ, భక్తి (8) | 18. రాష్ట్ర శాసనసభ చట్టాలు రూపొందించుట (9) | **10 పీరియడ్లు**<br>**భూగోళశాస్త్రం:** ఎ.పి. భౌగోళిక శాస్త్రం (11,12)<br>**చరిత్ర:** జాతీయ స్వాతంత్ర్యోద్యమం (1-4)<br>**పౌరశాస్త్రం:** ప్రపంచ శాంతి- భారత పాత్ర (1-3)<br>**అర్థశాస్త్రం:** ___ | **10 పీరియడ్లు**<br>**భూగోళశాస్త్రం:** యూనిట్-VI 5,6 పాఠ్యాంశాలు<br>**చరిత్ర:** యూనిట్ - VI<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - III 2,3 పాఠాలు, యూనిట్ - IV 1వ పాఠం<br>**అర్థశాస్త్రం:** యూనిట్ - V | Revision and preparation for Public Examination |
| కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య |
| నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |
| కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య |





- 26-01-2013 నాడు గణతంత్రదినోత్సవ కార్యక్రమాలలో తల్లిదండ్రులతో SMC సమావేశం నిర్వహణ.
- 30-01-2013 గాంధీజీ వర్ధంతి. అమరవీరుల సంస్మరణా దినం - అమరవీరులను స్మరించుట.
- రాష్ట్రస్థాయిలో నిర్వహించబడే సైన్సు ఫెయిర్‌కు జిల్లాస్థాయిలో ఎంపికైన ప్రదర్శనలు పంపడం.
- జనవరి 3వ వారంలో రాష్ట్రస్థాయిలో ఎంపిక కాబడిన ప్రదర్శనలను దక్షిణ భారతదేశ సైన్సు ఫెయిర్‌కు పంపడం.
- 9, 10 తరగతులకు అర్ధ సంవత్సర పరీక్షల ఫలితాలను రికార్డులో నమోదు చేయాలి. ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు పంపాలి.
- ఈ మాసం మొదటివారంలో పిల్లలందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. వారి ఆరోగ్య వివరాలు హెల్త్ కార్డులో నమోదు చేయాలి.
- చివరి శనివారం రోజున ఉపాధ్యాయులతో ప్రధానోపాధ్యాయులు సమీక్ష సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిని విశ్లేషించాలి. తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్ధారించాలి.
- బాలల సంఘాల పనితీరును సమీక్షించాలి. బాధ్యతలను పంచాలి.

**నిరంతరం ప్రగతి ప్రతి మనిషి జీవితానికి నియమం కావాలి**

# R.T.E. 2009 ప్రకారం గుణాత్మక అంశాలు

**RTE 2009 ప్రకారం బడి ఈడు పిల్లలందరు బడిలో చేరి నాణ్యమైన విద్యను పొందే హక్కును కలిగి ఉన్నారు. దీనకి సంబంధించిన గుణాత్మక అంశాల గురించి తెలుసుకుందాం.**

- సెక్షన్-4 ప్రకారం పిల్లలు వయస్సుకు తగ్గ తరగతిలో చేరవచ్చు. అయితే వీరు తమ తోటి పిల్లలతో సమానంగా ఉండడానికి అవసరమైన ప్రత్యేక శిక్షణను పొందే హక్కును కలిగియుంటారు.
- సెక్షన్-8 (C), 9 (C) ప్రకారం బలహీనవర్గాలకు చెందిన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న బృందాలకు చెందిన పిల్లలు ఏవిధమైన వివక్షతకు గురికాకుండా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎలిమెంటరీ విద్యను పూర్తిచేయాలి. నాణ్యమైన విద్యను పొందాలి.
- సెక్షన్ 8, 9 లలో పేర్కొన్న విధంగా ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం. అట్లే విద్యా క్యాంలెడర్‌ను రూపొందిచడం, మానిటరింగ్ చేయడం.
- సెక్షన్-11 ప్రకారం 3 సంవత్సరాలు నిండిన పిల్లలు ప్రాథమిక విద్యకు సంసిద్ధం చేయడానికి పూర్వ ప్రాథమిక కేంద్రాలు ఏర్పరచి వీరందరికి తగిన శిక్షణ ఇవ్వడం.
- సెక్షన్-21 ప్రకారం పాఠశాల యాజమాన్య సంఘం బడి అభివృద్ధి ప్రణాళికను తయారుచేసి అమలుపరచడం, పాఠశాల పనితీరును పర్యవేక్షించే అధికారం కలిగి ఉన్నందున పాఠశాలను మానిటరింగ్ చేయడం.
- సెక్షన్-23 ప్రకారం NCTE Notification dated 23-08-2010లో నిర్దేశించిన విద్యార్హతలు కలిగిన వారే ఉపాధ్యాయులుగా పనిచేయడానికి అర్హులు.
- సెక్షన్-24 ప్రకారం ఉపాధ్యాయులు బడికి సకాలంలో హాజరు కావాలి. నిర్ణీత సమయంలో సిలబస్ పూర్తిచేయాలి. పిల్లలు నేర్చుకునే సామర్థ్యాన్ని అంచనా వేయాలి. అదనపు తరగతులకు బోధన నిర్వహించాలి.
- సెక్షన్-29 ప్రకారం విద్యా ప్రణాళికను, మూల్యాంకనా విధానాలను నిర్ధారించి అమలు జరిపేటప్పుడు కింది అంశాలు పరిగణలోకి తీసుకోవాలి.

  (a) రాజ్యాంగంలో పొందుపరచిన విలువలకు అనుగుణంగా ఉండాలి.

  (b) బాలల సర్వతోముఖాభివృద్ధి జరగాలి.

  (c) బాలల జ్ఞానం, సామర్థ్యాలు, నైపుణ్యాలు, వైఖరులను పెంపొందించాలి.

  (d) బాలల పూర్తి సామర్థ్యం మేరకు శారీరక, మానసిక శక్తులు అభివృద్ధి చెందాలి.

  (e) పిల్లలను కేంద్రంగా చేసుకొని వారికి అనువైన విధానాల్లో కృత్యాలు, అన్వేషణలు, పరిశోధన, కనుగొనటం వంటి పనుల ద్వారా నేర్చుకోవాలి.

  (f) ఆచరణకు సాధ్యమైనంత మేరకు బోధనా మాధ్యమం బాలల మాతృభాషగా ఉండాలి.

  (g) భయం, ఆందోళన వంటి వాటి నుంచి బాలలను విముక్తం చేసి వారు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే వాతావరణం ఉండాలి.

  (h) జ్ఞానాన్ని బాలలు అర్థం చేసుకున్న విధానం, దానిని అన్వయించే సామర్థ్యాలపై నిరంతర సమగ్ర మూల్యాకనం నిర్వహించడం.

  షెడ్యూల్‌లో తెలిపిన విధంగా ఉపాధ్యాయుల సంఖ్య, బడి పని దినాలు, పని గంటలు, సౌకర్యాలు, సామాగ్రి ఉండాలి.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## ఫిబ్రవరి - 2013

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 14-02-2013 నుండి 25-02-2013 వరకు పదవ తరగతి విద్యార్థులకు ప్రీఫైనల్ వార్షికలు నిర్వహించడం.
- ఫలితాలను విశ్లేషించి, పునశ్చరణ / పునరభ్యానం కల్పించడం.
- పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతి గురించి తెలియజేయడం.
- ప్రధానోపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయయికులతో ప్రీఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా వార్షిక పరీక్షలకు పిల్లలను సంసిద్ధులను చేయడానికి కార్యాచరణ ప్రణాళిక తయారుచేయండి. ఉపాధ్యాయులతో బాధ్యతలు పంపిణీ.
- చివరి వారంలో జనవరి, ఫిబ్రవరి మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధారంగా చివరి నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_4$) గురించి పిల్లల ప్రగతిని CCE రిజిష్టరులో నమోదుచేయడం.




### పనిదినాలు : 23 రోజులు


### ఫిబ్రవరి - 2013 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | 16. నేనైతే (9)<br>17. సరదా పద్యాలు (10)<br>18. ఎత్తుకు పై ఎత్తు (3) | 16. కరపత్రం (8)<br>17. ఆడినమాట (10)<br>18. అసామాన్యులు (ఉపవాచకం) (3) | పద్య భాగం : 9. అంబేద్కర్ (10)<br>గద్య భాగం : 9. ఉమామహేశ్వరం (10)<br>ఉపవాచకం : 5. క్రీడాకారిణి - అశ్విని (3) | పద్య భాగం : 10. సుభాషితరత్నాలు (10)<br>గద్య భాగం : కొప్పరు (10)<br>ఉపవాచకం : 6. సుప్రసిద్ధ వెయిట్ లిఫ్టర్- కరణం మల్లీశ్వరి (3) | Revision and preparation for Public Examination<br>ప్రీ - ఫైనల్స్ |
| హిందీ (ద్వితీయ భాష) | १५. छुट्टी मनायें (१०)<br>१६. बच्चे बच्चे क्रिकेट खेलनें (१०) | १६. अपना प्यारा भारत देश (०८)<br>१७. आत्मविश्वास (०९)<br>१८. घंटे की आवाज (०९) | १८. भारत के गाँव<br>१९. बिल्ली दूध नहीं पीती<br>२०. दूरदर्शन | १५. बंजारा लोक उत्सव-तीज<br>१६. वसंत (कविता), १७. कृत्रिम उपग्रह<br>८. राजा की बेटी और ढोंगी साधु, ९. स्वामि भक्त तोता | Revision and preparation for Public Examination<br>Pre-Finals |
| ఆంగ్లము (తృతీయ భాష) | ***Reading***: Half the Price<br>***Extensive Reading:*** The sheik's White Donkey | ***Reading***: The Open Window, Snakes in India<br>***Poem:*** Let's Face It, Trees Are the Kindest Things I Know<br>***Extensive Reading:*** The Caliph and the Bedouim, A Letter from Mother Earth | ***Prose:*** Unit IX – The Olympic Champion and the Ducks<br>***Poem:*** Neighbours<br>***Non-Detail:*** 9. The Magic Pumpkin<br>***Work Book:*** Unit –IX | ***Prose:*** —<br>***Poem:*** Abou ben Adhem, Dr. Murugappa Modi<br>***Non-Detail:*** 9. Fools Paradise<br>***Work Book:*** Unit –IX | Revision and preparation for Public Examination<br>Pre-Finals |
| గణితం | 11. నిష్పత్తి మరియు అనుపాతము (14)<br>12. సౌష్ఠవం (10) | 11. ఘాతాంకాలు (10)<br>12. చతుర్భుజాలు (14) | త్రిభుజాలు మరియు బహుభుజులు<br>వృత్తాలు మరియు త్రిభుజముల మిళితరేఖలు | రేఖాగణితం | Revision and preparation for Public Examination<br>ప్రీ - ఫైనల్స్ |
| భౌతిక, రసాయన శాస్త్రం | 14. జంతువులలో చలనాలు<br>15. కాంతి - నీడలు - ప్రతిబింబాలు (12) | 15. నేల - మన జీవనం (11)<br>16. అడవి - మన జీవనం (11) | విద్యుత్తు, ఫాస్పరస్ మరియు దాని సమ్మేళనాలు | విద్యుచ్ఛక్తి, లోహ సంగ్రహణ శాస్త్రం | Revision and preparation for Public Examination<br>ప్రీ - ఫైనల్స్ |
| జీవశాస్త్రం | | | 5. వ్యవసాయము - పశు సంవర్ధనం (5.2-5.4) | వ్యవసాయము - పశు సంవర్ధనం (6.2-6.3)<br>7. హెచ్.ఐ.వి./ఎయిడ్స్ | Revision and preparation for Public Examination<br>ప్రీ - ఫైనల్స్ |
| సాంఘిక శాస్త్రం | 19. భాష, లిపి, గొప్ప గ్రంథాలు (8)<br>20. శిల్పము, కట్టడాలు (8) | 19. జిల్లాలలో చట్టాల అమలు (6)<br>20. కుల వివక్ష - సమానత్వానికై పోరాటం (5)<br>21. వ్యవస్థీకృత కార్మికులు, దినసరి కార్మికులు (5) | **20 పీరియడ్లు**<br>**భూగోళశాస్త్రం:** ఏ.పి. భౌగోళిక శాస్త్రం (13,14)<br>**చరిత్ర:** జాతీయ స్వాతంత్ర్యోద్యమం (5-8)<br>**పౌరశాస్త్రం:** రవాణా విద్య<br>**అర్థశాస్త్రం:** పంపిణీ సమస్యలు | **20 పీరియడ్లు**<br>**భూగోళశాస్త్రం:** యూనిట్-VI<br>7,8 పాఠ్యాంశాలు, యూనిట్-VII<br>**చరిత్ర:** యూనిట్ - VII<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - IV 2,3,4 పాఠాలు<br>**అర్థశాస్త్రం:** యూనిట్ - VI | Revision and preparation for Public Examination<br>ప్రీ - ఫైనల్స్ |
| కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య |
| నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |
| కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య |


### ఫిబ్రవరి - తరగతి వారీగా, విషయవారీగా $FA_4$లో, విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం





6వ తరగతి





7వ తరగతి




8వ తరగతి




9వ తరగతి




10వ తరగతి

- ఫలితాల గురించి తల్లిదండ్రులతో SMC సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతి గురించి తెలియజేయడం.
- 28-02-2013 రోజునాడు జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర సంబంధిత కార్యక్రమాల నిర్వహణ.
- పాఠశాల వార్షికోత్సవం నిర్వహణ.
- కీటకాల ఆల్బమ్‌ల ప్రదర్శన : కీటకాల పరిశీలన. గ్రామంలోని మేలుచేసే కీటకాలు, హానిచేసే కీటకాలను గుర్తించి రికార్డు చేయండి. ఫోటోలు సేకరించుట. ఆల్బమ్ తయారుచేసి ప్రదర్శించుట.
- అసైన్‌మెంట్‌లో భాగంగా ప్రాజెక్టు పనులు ఇవ్వాలి.

**ఇతరులు చేసిన తప్పుల ఆధారంగా తెలివైన వాడు తనను తాను సరిదిద్దుకుంటాడు**

# APSCF - 2011 మౌలిక సూత్రాలు (Key principles)

- పిల్లలు తమకున్న సహజమైన శక్తిసామర్థ్యాల ఆధారంగా నేర్చుకునేలా దృష్టిపెట్టడం.

- పిల్లల భాష, సమాజంలోని వివిధ రకాలైన జ్ఞాన వ్యవస్థలను గౌరవించడం, వాటిని అభ్యసనంలో వినియోగించడం.

- జ్ఞానమంటే సమాచారం కాదు. వ్యవస్థీకరించిన సమాచారం జ్ఞానమౌతుంది. వ్యవస్థీకరించడమంటే పిల్లలు తమకున్న అనుభవాలు, శక్తిసామర్థ్యాలు, ఆలోచనలతో జ్ఞానాన్ని నిర్మించుకోవడం. ఈ జ్ఞానాన్ని బడి బయటి జీవితంతో, తదుపరి అభ్యసనంతో అనుసంధానం చేయడం.

- బట్టీ విధానాలకు స్వస్తిపలకడం. వీటి స్థానాల్లో పిల్లలకు వారి ఉపాధ్యాయులకు లేక పరిసరాలలో జరిగే పరస్పర చర్యలు (Interactions), ప్రాజెక్టు పనులు, అన్వేషణలు (Explorations), ప్రయోగాలు, విశ్లేషణలు వంటి పద్ధతుల ద్వారా పిల్లలు అర్థవంతంగా నేర్చుకోవడం.

- నేర్చుకోవడాన్ని పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా పిల్లల సమగ్ర అభివృద్ధికోసం విద్యాప్రణాళిక అవకాశాలు కల్పించడం. ఇందుకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను ఆధునీకరించడం.

- నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని (Continuous Comprehensive Evaluation ) అమలు చేయడం ద్వారా పరీక్షలను సరళీకరించడం, బోధనాభ్యసన ప్రక్రియల్లో మూల్యాంకనాన్ని అంతర్భాగం చేయడం. పిల్లలు ఎంత నేర్చుకున్నారని తెలుసుకోవడానికి బదులు ఎలా నేర్చుకుంటున్నారు? వారిని ఎలా అభివృద్ధిపరచడం అనే దానిపై దృష్టిపెట్టడం (Assessment for learning).

- పాఠ్యప్రణాళికలోని విభిన్న అంశాలను సమ్మిళితం చేస్తూ అర్థవంతంగా నేర్చుకోవడానికి వీలుగా విమర్శనాత్మక మరియు సామాజిక నిర్మాణాత్మక (Social Constructivism) విధానాలను తులనాత్మక / విమర్శనాత్మక (Critical Pedagogy) బోధనా విధానాల ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించడం.

- పిల్లల నేపథ్యం, సంస్కృతి, అనుభవాలు, స్థానిక అంశాలకు తరగతిగదిలో ప్రాధాన్యత కల్పించడం.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

# మార్చి - 2013

## ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 08-03-2013 ప్రపంచ మహిళాదినోత్సవం సందర్భంగా బాలికల విద్య ప్రాముఖ్యతను గుర్తింపజేయడం. బాలికల సాధికారత గురించి కార్యక్రమాలను నిర్వహించడం.
- పాఠాలు పూర్తయిన తరగతులలో పునశ్చరణ తరగతులు నిర్వహించడం.
- స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరై రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనం ($SA_2$) కోసం ప్రశ్నాపత్రాలపై చర్చించాలి. నమూనా ప్రశ్నాపత్రాలు తయారుచేసుకోవాలి.




**పనిదినాలు : 25 రోజులు**

## మార్చి - 2013 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | పునశ్చరణ | పునశ్చరణ | పద్య భాగం : .......<br>గద్య భాగం : అడవి జంతువుల ఆవేదన (నాటిక) (5)<br>ఉపవాచకం : పునశ్చరణ | పునర్విమర్శ<br>పునర్విమర్శ | వార్షిక పరీక్ష |
| హిందీ (ద్వితీయ భాష) | पुनरावृत्ति (१२) | पुनरावृत्ति (१२) | २१. पोस्ट कार्ड की आत्मकथा, २२. उगादी<br>२३. नीति दोहे<br>७. भक्त रामदास | पुनरावृत्ति<br>पुनरावृत्ति<br>पुनरावृत्ति | वार्षिक परीक्षा |
| ఆంగ్లము (తృతీయ భాష) | ***Reading***: Half the Price<br>***Extensive Reading:*** The sheik's White Donkey | ***Reading***: Snakes in India<br>***Poem:*** Trees Are the Kindest Things I Know<br>***Extensive Reading:*** A Letter from Mother Earth | ***Prose:*** Unit IX – The Olympic Champion and the Ducks<br>***Poem:*** Neighbours<br>***Non-Detail:*** 9. The Magic Pumpkin<br>***Work Book:*** Unit –IX | ***Prose:*** Unit – X Bird Migration<br>***Poem:*** Day by Day I Float My Paper Boats<br>***Non-Detail:*** Humpty - Dumpty<br>***Work Book:*** Unit –X | Annual Exam |
| గణితం | 12. సౌష్ఠవం (1)<br>13. ప్రాయోగిక జ్యామితి (27)<br>14. త్రిమితీయ-ద్విమితీయ ఆకారాల అవగాహన (4) | 12. చతుర్భుజాలు (1), 13. వైశాల్యం - చుట్టుకొలత (20)<br>14. త్రిమితీయ మరియు ద్విమితీయ ఆకారాల అవగాహన (8)<br>15. సౌష్ఠవం (3) | వృత్తాలు మరియు త్రిభుజముల మిళితరేఖలు, సౌష్ఠవము | చలన జ్యామితి | వార్షిక పరీక్ష |
| భౌతిక, రసాయన శాస్త్రం | 16. సజీవులు - నిర్జీవులు (10) | 17. మన చుట్టూ జరిగే మార్పులు (10) | అధునాతన ప్రపంచం - సాధనాలు<br>సాధారణ ఉప్పు - దాని ఉత్పన్నాలు | ఆధునిక భౌతిక శాస్త్రం | వార్షిక పరీక్ష |
| జీవశాస్త్రం | | | ప్రయోగాలు మరియు కృత్యాలు | ప్రయోగాలు, కృత్యాలు | వార్షిక పరీక్ష |
| సాంఘిక శాస్త్రం | రివిజన్ | 22. జానపదులు - మతం (7)<br>23. దైవసంబంధ భక్తి మార్గాలు (4)<br>24. రాజులు - కట్టడాలు (4) | **11 పీరియడ్లు**<br>**భూగోళశాస్త్రం:** ఎ.పి. భౌగోళిక శాస్త్రం 15, మానచిత్రాలు<br>**చరిత్ర:** జాతీయ స్వాతంత్ర్యోద్యమం (9)<br>**పౌరశాస్త్రం:** ___<br>**అర్థశాస్త్రం:** ___ | **11 పీరియడ్లు**<br>**పౌరశాస్త్రం:** యూనిట్ - V<br>పునర్విమర్శ | వార్షిక పరీక్ష |
| కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | --- |
| నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | --- |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | --- |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | --- |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | --- |
| కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | --- |



- మొదటివారంలో పిల్లలచే మాదిరి పార్లమెంట్ సమావేశాన్ని **(Mock Parliament)** నిర్వహించాలి.
- ఆరోగ్యం, పరిశుభ్రతపై గోష్ఠులు నిర్వహించాలి. పిల్లలకు వేసవిలో తీసుకునే జాగ్రత్తలపై కూడా చర్చింపజేయాలి.
- నెలలో చివరి శనివారం రోజున ఉపాధ్యాయులతో ప్రధానోపాధ్యాయులు సమీక్ష సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిపై చర్చించాలి. చివరి సంగ్రహణాత్మక మూల్యాంకనం కోసం లక్ష్యాలను నిర్ధారించాలి.
- పిల్లలందరితో మార్చి మాసాంతం వరకు నిర్వహించిన ఫార్మేటివ్ మూల్యాంకనాలు, పిల్లల డైరీ, టీచర్ డైరీ, పిల్లల ప్రదర్శనలను అందరూ విద్యార్థులు పరిశీలించేలా కార్యక్రమాన్ని నిర్వహించాలి.

**మనం చెప్పే సిద్ధాంతాల కోసం పోరాడడం తేలిక - ఆ ప్రకారం బ్రతకడం కష్టం**

# నిరంతర సమగ్ర మూల్యాంకనం - భావనల అవగాహన

## మూల్యాంకనం అంటే ...

- మూల్యాంకనం అంటే నిర్ణయించడం లేదా నిర్ణయంతీసుకోవడం లేదా తీర్పు అని భావిస్తుంటాం. ఇది పిల్లల ప్రగతి గురించి కావచ్చు, అభ్యసనం గురించి కావచ్చు లేదా బోధనాభ్యసన ప్రక్రియలు, సామగ్రి గురించికూడా కావచ్చు.

## మదింపు అంటే ఏమిటి ?

- మూల్యాంకనం కంటే ముందు జరిగే ప్రక్రియ లేదా కార్యకలాపాలుగా భావించవచ్చు. మదింపు సరిగా ఉంటేనే మూల్యాంకనం శాస్త్రీయంగా ఉంటుంది.

## నిరంతర సమగ్ర మూల్యాంకనం అంటే...

- విద్యా ప్రణాళిక బోధనాభ్యసన ప్రక్రియలకు ఎంత ప్రాధాన్యతనిస్తుందో పిల్లల ప్రగతిని సమగ్రంగా పరిశీలించడానికి కూడా అంతే ప్రాధాన్యతనిస్తుంది.
- దీనితో పాటు పాఠశాలలో నిర్వహించే మూల్యాంకనం పిల్లల జ్ఞాన నిర్మాణ సామర్థ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని కూడా పరిశీలించేదిగా ఉండాలి. ఇది పాఠ్య, సహపాఠ్యాంశాల రెండింటికీ వర్తిస్తుంది.

## నిరంతరం అనగా...

- నిరంతరం తరగతిగది లోపల, తరగతిగది బయట పిల్లల శారీరక, మానసిక వికాసాలను తరచుగా ఒక క్రమపద్ధతిలో పరిశీలిస్తున్నామని తెలియకుండానే అంచనా వేయడం.

  అందుకోసం బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణా సమయంలో కూడా పిల్లల్ని పరిశీలించడం, అంచనావేయడం జరుగుతుంటుంది.

## సమగ్రం అనగా...

- 'సమగ్రం' అనగా విద్యా ప్రణాళికలో నిర్ధారించిన పాఠ్య, పాఠ్యేతర అంశాలను విడివిడిగా చూడకుండా రెండిటికీ సమాన ప్రాధాన్యతను ఇవ్వడం. అనగా భాషలు, గణితం, సైన్సు, సాంఘికం వంటి సబ్జక్టులతోపాటు కళలు, పని, విలువలు, ఆరోగ్యం, జీవననైపుణ్యాలు మొదలైన వాటినికూడా సబ్జక్టులుగా పరిగణించడం.

## పిల్లల సమగ్ర అభివృద్ధి అంటే...

- విద్య ద్వారా పిల్లల్లో సంపూర్ణ వికాసం సాధించాలన్నది విద్య లక్ష్యం అయినపుడు సమగ్ర అభివృద్ధి అంటే ఏమిటో అర్థం చేసుకోవడం అవసరం.
- పిల్లల శారీరక, మానసిక ఉద్వేగ, సాంఘిక, నైతిక వికాసాలు కలిగించడమే పిల్లల సమగ్ర వికాసంగా భావించాలి. పిల్లల్లో జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలు, విలువలు పెంపొందించాలి.

## నిర్మాణాత్మక (ఫార్మేటివ్) మూల్యాంకనం:

- పరీక్షల ద్వారా కాకుండా పిల్లల్ని భయరహిత వాతావరణంలో అంచనా వేసే విధానం. పిల్లలు నేర్చుకునే సమయంలో, అభ్యాసం చేస్తున్న సమయంలో పరిశీలించడం ద్వారా, ప్రశ్నించడం ద్వారా, చర్చించడం ద్వారా, పిల్లల పనులు, ప్రదర్శనలు మొదలగు వాటి ద్వారా ఎప్పటికప్పుడు పిల్లల ప్రగతిని అంచనావేస్తూ వారి అభివృద్ధికి తోడ్పడే మూల్యాంకనాన్ని నిర్మాణాత్మక (ఫార్మేటివ్) మూల్యాంకనంగా భావించవచ్చు.

## సంగ్రహణాత్మక (సమ్మేటివ్) మూల్యాంకనం :

- నిర్దిష్ట కాలంలో నిర్ధారించిన అంశాలు / సామర్థ్యాలను ఎంతమంది పిల్లలు సాధించగలిగారో తెలుసుకోడానికి లేదా నిర్ధారించిన సామర్థ్యాలను ఒక విద్యార్థి ఎంత మేరకు సాధించగలిగాడో తెలుసుకోడానికి జరిపే మూల్యాంకనం. సాధారణంగా మౌఖిక లేదా రాత పరీక్షల రూపంలో ప్రణాళికబద్ధంగా దీన్ని నిర్వహిస్తారు.

  ఉదా: అర్థ సంవత్సర పరీక్షలు ($SA_1$) లేక వార్షిక పరీక్షలు ($SA_2$).

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## ఏప్రిల్ - 2013

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 05-04-2013 రోజు జగజ్జీవనరావ్ జయంతి సయంతి సందర్భంగా కార్యక్రమాలను నిర్వహించడం.
- 14-04-2013 రోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించడం.
- 6, 7, 8 తరగతుల పిల్లలకు 16-04-2013 నుండి 22-04-2013 వరకు రెండవ టర్మ్ పరీక్షలు అనగా రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనం ($SA_2$) పరీక్షలు, అలాగే 9వ తరగతి పిల్లలకు వార్షిక పరీక్షలు నిర్వహించాలి.
- పిల్లల జవాబు పత్రాలను పరిశీలించి వారి ప్రగతిని సంబంధిత రికార్డులలో నమోదు చేయాలి.




**పనిదినాలు : 17 రోజులు**


### ఏప్రిల్ - 2013 సిలబస్

| విషయం | 6వ తరగతి | 7వ తరగతి | 8వ తరగతి | 9వ తరగతి | 10వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు (ప్రథమ భాష) | --- | --- | --- | వార్షిక పరీక్ష | |
| హిందీ (ద్వితీయ భాష) | पुनरावृत्ति | पुनरावृत्ति | पुनरावृत्ति | पुनरावृत्ति | |
| ఆంగ్లము (తృతీయ భాష) | *Revision* | *Revision* | *Revision* | *Revision* | |
| గణితం | 14. త్రిమితీయ-ద్విమితీయ ఆకారాల అవగాహన (5) | 15. సౌష్ఠవం (5) | రివిజన్ | రివిజన్ | |
| భౌతిక, రసాయన శాస్త్రం | పునశ్చరణ | పునశ్చరణ | పునశ్చరణ | పునశ్చరణ | |
| జీవశాస్త్రం | పునశ్చరణ | పునశ్చరణ | పునశ్చరణ | పునశ్చరణ | |
| సాంఘీక శాస్త్రం | సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 | సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 | సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 | వార్షిక పరీక్ష | |
| కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | కళా విద్య | |
| నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | నాట్యం - సంగీతం | |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | |
| కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | కంప్యూటర్ విద్య | |


### ఏప్రిల్ - తరగతి వారీగా, విషయవారీగా $SA_2$లో, విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం





6వ తరగతి





7వ తరగతి




8వ తరగతి




9వ తరగతి




10వ తరగతి

- 23-04-2013 తల్లిదండ్రులతో SMC సమావేశం నిర్వహణ, వార్షిక ఫలితాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయడం.
- ప్రగతి పత్రాల పంపిణీ.
- ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను సేకరించడం.
- 24.04.2013 నుండి 12.06.2013 పాఠశాలకు వేసవి సెలవులు.

**వారసత్వపు ఆస్తిలాగా అందించాల్సింది విద్య - మిగిలిందేదీ సంపద కాదు**

# పిల్లల సర్వతోముఖాభివృద్ధికోసం - ఎలిమెంటరీ విద్యలో పాఠ్యవిషయాలు

## ప్రాథమిక స్థాయి (1 నుండి 5 తరగతులు)

1. ప్రథమభాష
2. గణితం
3. పరిసరాల విజ్ఞానం
4. ఆంగ్లం
5. కళావిద్య
6. వ్యాయమ విద్య
7. సంగీతం, నాట్యం
8. పని విద్య
9. నైతిక విద్య
10. ఆరోగ్య విద్య

## 6 నుండి 8 తరగతులు

1. ప్రథమభాష (మాతృభాష)
2. గణితం
3. ద్వితీయభాష
4. ఆంగ్లం
5. విజ్ఞానశాస్త్రం
6. సాంఘికశాస్త్రం
7. ఆరోగ్య విద్య
8. వ్యాయమ విద్య
9. సంగీతం, నాట్యం
10. పని విద్య
11. నైతిక విద్య
12. కళా విద్య
13. సాంకేతిక విద్య (కంప్యూటర్ విద్య)

## వేటిని మూల్యాంకనం చేయాలి :

- విషయాల వారీగా నిర్దేశించుకున్న విద్యా ప్రమాణాలను సాధించేటట్లుగా (Achivement of Academic Standards) మూల్యాంకనం చేయాలి.

## ఎప్పుడెప్పుడు మూల్యాంకనం చేయాలి :

- ప్రారంభ పరీక్ష జూన్ నెలలో నిర్వహించాలి. ప్రగతి నమోదు చేయాలి.

## నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనం నిర్వహణ - ప్రగతి నమోదు చేయాల్సిన మాసాల వివరాలు:

| | | |
|---|---|---|
| జూన్ | - | ప్రారంభ పరీక్ష ద్వారా పిల్లల స్థాయిని అంచనా వేయాలి. (Baseline) |
| జులై | - | నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_1$) |
| సెప్టెంబర్ | - | నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_2$) |
| అక్టోబర్ | - | సంగ్రహణాత్మక మూల్యాంకనం ($SA_1$) |
| డిసెంబర్ | - | నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_3$) |
| ఫిబ్రవరి | - | నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_4$) |
| ఏప్రిల్ | - | సంగ్రహణాత్మక మూల్యాంకనం ($SA_2$) |

## మూల్యాంకన సాధనాలు :

పరిశీలన, ప్రశ్నించడం, జట్టుపని, పోర్ట్‌ఫోలియోలు, అనెక్‌డోట్స్ ప్రయోగాలు, చెక్‌లిస్ట్, క్విజ్, రేటింగ్ స్కేలు, ఇంటర్వ్యూ, ప్రాజెక్టు పని, ఇంటి పనులు, ప్రదర్శనలు. ప్రాజెక్టుపనిలో పరిసరాల విజ్ఞానానికి సంబంధించిన ప్రాజెక్టులు తప్పక ఉండాలి.

## ఆధారాలు :

ఉపాధ్యాయుల డైరీ (ప్రణాళిక - ప్రతిస్పందనలు రాసేది), పిల్లల డైరీ, నోటు పుస్తకాలు, పోర్ట్‌ఫోలియోలు, అనెక్‌డోట్స్, స్కోరింగ్‌షీట్స్, ప్రాజెక్టు రిపోర్ట్, జట్లలో చేసిన కృత్య పత్రాలు, ప్రయోగ రిపోర్ట్, జవాబు పత్రాలు, పాఠ్యపుస్తకాలు మొదలగునవి.